quicktodaynews.com RNI NO : TELTEL/2023/86487

# క్విక్ టుడే

QUICK TODAY DAILY దినపత్రిక

EDITOR : GILLALA BUCHI REDDY | మల్కాజిగిరి | సంపుటి : 1 సంచిక : 217 | సోమవారం, ఏప్రిల్ 29 2024 | వెల : 3 రూ/.. | పేజీలు - 8

విలేకరులు కావలెను

పత్రిక ప్రారంభించిన అనతికాలంలోనే అత్యంత ప్రజాదరణ పొందిన క్విక్ టుడే తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణలోని అన్ని జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన వారికి మాత్రమే ప్రాధాన్యం.

తగిన గౌరవ వేతనం ఇవ్వబడును.

వివరాలకు వెంటనే సంప్రదించగలరు 8886460073 8125972476 క్విక్ టుడే



## అభివృద్ధి పేరుతో కాకుండా శ్రీరాముడి ఫోటోతో

# బీజేపీ ఓట్లు అడుగుతుంది

### ఎన్నికల ప్రచారంలో సీఎం రేవంత్ రెడ్డి

**మల్కాజ్ గిరి క్విక్ టుడే** తెలంగాణ లోక్ సభ ఎన్నికల్లో భాగంగా సీఎం రేవంత్ రెడ్డి మల్కాజ్ గిరి పార్లమెంట్ నియోజకవర్గంలో పర్యటించారు. ఆదివారం సాయంత్రం రోడ్ షో నిర్వహించిన రేవంత్ రెడ్డి బీజేపీపై మండిపడ్డారు. అభివృద్ధి పేరుతో కాకుండా శ్రీరాముడి ఫోటోతో బీజేపీ ఓట్లు అడుగుతుందని ఆరోపించారు. ఇది ప్రజాస్వామ్యంలో తగదని విమర్శించారు. మల్కాజిగిరితో పాటు ఎల్బీనగర్ రోడ్ షోలో పాల్గొన్న సీఎం రేవంత్ అటు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై కూడా సెటైర్లు విసిరారు.తెలంగాణ లోక్ సభ ఎన్నికల్లో భాగంగా సీఎం రేవంత్ రెడ్డి మల్కాజ్ గిరి పార్లమెంట్ నియోజకవర్గంలో పర్యటించారు. ఆదివారం సాయంత్రం రోడ్ షో నిర్వహించిన రేవంత్ రెడ్డి బీజేపీపై మండిపడ్డారు. అభివృద్ధి పేరుతో కాకుండా శ్రీరాముడి ఫోటోతో బీజేపీ ఓట్లు అడుగుతుందని ఆరోపించారు. ఇది ప్రజాస్వామ్యంలో తగదని విమర్శించారు. మల్కాజిగిరితో పాటు ఎల్బీనగర్ రోడ్ షోలో పాల్గొన్న సీఎం రేవంత్ అటు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై కూడా సెటైర్లు విసిరారు. పదేళ్లు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో సచివాలయానికి రాలేదని.. ప్రస్తుతం ఎన్నికల ప్రచారంలో భాగంగా అనేక నియోజకవర్గాలను పర్యటిస్తున్నారని విమర్శించారు. బీఆర్ఎస్ పాలనలో తెలంగాణకు చేసిందేంటని ప్రశ్నించారు. గతంలో ప్రజలు ఎవరైనా ముఖ్యమంత్రిని కలిసేందుకు వస్తే గంటల తరబడి బయటే కూర్చోపెట్టారని మండిపడ్డారు. ప్రజాగాయకుడు గద్దర్?ను కూడా గేటుబయటే కూర్చోబెట్టారని ఈ సందర్భంగా మరోసారి గుర్తు చేశారు. లోక్ సభ ఎన్నికల్లో మరోసారి కాంగ్రెస్ కు ఓటు వేయమని ప్రజలను కోరారు సీఎం రేవంత్ రెడ్డి.

## మీరిచ్చే బలంతోనే

# కొట్లాడేది..

### బీఆర్ఎస్ పాలనలో వరంగల్ బ్రహ్మాండంగా అభివృద్ధి చెందింది : కేసీఆర్

**వరంగల్ క్విక్ టుడే** బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో ఉమ్మడి వరంగల్ జిల్లా బ్రహ్మాండంగా అభివృద్ధి చెందిందని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అన్నారు. లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం వరంగల్ జిల్లాలో నిర్వహించిన రోడ్ షోలో ఆయన మాట్లాడారు. సమైక్య వాదుల పాలనలో జిల్లా అన్ని విధాలుగా వెనుకబడిపోయిందని, అజాం జాహీ మిల్లు ఆగమై పోయిందని వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తర్వాతనే జిల్లా అభివృద్ధిలో దూసుకుపోయిందని చెప్పారు.'సమైక్యవాదుల పాలనలో మన వరంగల్ జిల్లా అన్ని విధాలుగా వెనుకబడింది. అజాం జాహీ మిల్లు ఆగమైపోయింది. బీఆర్ఎస్ పాలనలో బ్రహ్మాండమైన కార్యక్రమాలు చేసుకున్నం. వరంగల్ నడిబొడ్డున 24 అంతస్తులతో ఆకాశమంత ఎత్తున సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి నిర్మించుకున్నం. నగరంలో హెల్త్ యూనివర్సిటీ పెట్టుకున్నం. పరకాల మాజీ ఎమ్మెల్యే ధర్మారెడ్డి ఆధ్వర్యంలో మెగా టెక్స్‌టైల్ పార్క్ తెచ్చుకున్నం. జిల్లాకు ఐదు మెడికల్ కాలేజీలు తెచ్చుకున్నం. ములుగు, భూపాలపల్లి, నర్సంపేట, మహబూబాబాద్, జనగామల్లో కొత్తగా మెడికల్ కాలేజీలు పెట్టుకున్నం. ఇవన్నీ మీ సాక్షిగనే జరిగినయ్' అని కేసీఆర్ అన్నారు.'ఇప్పుడున్న ముఖ్యమంత్రి చిత్రవిచిత్ర మాటలు మాట్లాడుతున్నడు. వరంగల్‌కు కాళేశ్వరం నీళ్లే రాలేదు అంటడు. మరె మన నర్సంపేటలో, భూపాలపల్లిలో, మహబూబాబాద్‌లో, డోర్నకల్‌లో, పరకాలలో, వర్ధన్నపేటలో, పాలకుర్తిలో ఎక్కడి నుంచి వచ్చినయ్ నీళ్లు..? అంతకుముందు కాంగ్రెస్ రాజ్యంలో శ్రీరాంసాగర్ స్టేజ్-2 ద్వారా దశాబ్దాలు గడిచినా బొట్టు నీళ్లు రాలేదు. మీ సహకారంతో తెలంగాణ సాధించుకున్న తర్వాత కష్టపడి అన్ని పూర్తిచేసి మధ్యలో కాళేశ్వరం



నిర్మాణం చేస్తే వరంగల్ జిల్లాకు నీళ్లు వచ్చినయ్. బ్రహ్మాండమైన పసిడి రాశుల లాంటి పంటలు పండినయ్' అని కేసీఆర్ చెప్పారు. ఈ సారి కేంద్రంలో వచ్చేది హంగే.. 15 సీట్లు వస్తే బీఆర్ఎస్‌దే కీలకపాత్ర : కేసీఆర్ బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖరరావు కీలక వ్యాఖ్యలు చేశారు. పార్లమెంట్ ఎన్నికల్లో హంగ్ రాబోతుందని.. అందులో బీఆర్ఎస్ పార్టీ కీలక పాత్ర పోషించబోతుందని కేసీఆర్ స్పష్టం చేశారు. వరంగల్, హన్మకొండలో ఆయన రోడ్‌షో నిర్వహించారు. ఈ సందర్భంగా కార్నర్ మీటింగ్‌లో మాట్లాడారు. 'ఈ రోజు ప్రచారం డంబాచారం. నరేంద్ర మోదీకి కూడా 200 సీట్లు దాటే పరిస్థితి లేదు. రోజూ పేపర్లలో వార్తలు వస్తున్నయ్.

ఈ మోఖాలో ఇవాళా.. తెలంగాణలో పార్లమెంట్ సీట్లన్నీ మనమే గెలిస్తే పేగులు తెగేదాకా కొట్లాడే ఒకే ఒక పార్టీ బీఆర్ఎస్ పార్టీ. 14-15 ఎంపీలతో మనంపోతే.. కేంద్రంలోని హంగ్ పార్లమెంట్ వస్తే కీలకమైన పాత్ర పోషించే అవకాశం తెలంగాణకు ఈ రోజు ఉంది. మన గోదావరి కాపాడుకోవాలన్నా.. కృష్ణా నది కాపాడుకోవాలన్నా.. తెలంగాణకు రావాల్సిన నిధులు రాబట్టుకోవాలన్నా.. మన ప్రాజెక్టులకు జాతీయ హోదా రావాలన్నా.. నిరుద్యోగ సమస్య తీరాలన్నా.. మన బతుకులు బాగుపడాలన్నా.. ఖచ్చితంగా బీఆర్ఎస్ అభ్యర్థులు గెలవాలి. అదే క్షేమం' అన్నారు.మీరిచ్చే బలంతోనే కొట్లాడేది..'రైతుబంధు పోయిందా? కరెంటు బంద్ అయ్యిందా? కోతలు వచ్చినయా? వడ్లు కొంటున్నరా? బోనస్ ఇస్తున్నారా? బోనస్ బోగస్ అయ్యిందా? ఇవన్నీ మోసాలు చేసిన తర్వాత గోదావరి ఎత్తుకుపోతా అనే బీజేపీకి గానీ.. వాగ్దానాలను భంగం చేసిన కాంగ్రెస్‌కు ఓటేస్తే ఏమైతది ? మేం అన్నీ మోసం చేసినా.. మళ్లీ మాకే ఓటేశారని అన్నీ పండవెడుతరు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం మెడలు వంచాలి. ఇవాళ తెలంగాణ ప్రజలు, కాంగ్రెస్‌కు పంచాయితీ పడ్డది. ప్రజల తరఫున పొట్లాడే పంచు ఎవరు? పోయిన ఎలక్షన్ల కిందపడగొట్టి.. మళ్లీ ఇప్పుడు పంచుకమ్మంటరు.

## తెలంగాణ వాసులకు చల్లటి కబురు..

# 14 జిల్లాల్లో వర్షాలు



**హైదరాబాద్ క్విక్ టుడే** ప్రజంట్ సమ్మర్ పీక్ సీజన్ అని చెప్పాలి. ఉదయం 8 నుంచి సూర్యుడు చెలరేగిపోతున్నాడు. జనాలు ఉక్కపోతతో అల్లాడిపోతున్నారు. ఫ్యాన్లు, ఏసీలు వేసుకున్నా ఊరట అంతంత మాత్రంగానే ఉంది. ఈ క్రమంలో చల్లటి కబురు అందించింది వాతావరణ శాఖ. 14 జిల్లాలకు వర్ష సూచన చేసింది.

తెలంగాణ జిల్లాల్లో ఏప్రిల్ 29న ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ (ఐఎండీ) హైదరాబాద్ తెలిపింది. తాజాగా కరీంనగర్‌లో అత్యధిక గరిష్ట ఉష్ణోగ్రత 45.4 డిగ్రీల సెల్సియస్ నమోదైన క్రమంలో ఇది ఎండల నుంచి ఊరట ఇచ్చే వార్త అనే చెప్పాలి.తెలంగాణలోని 14 జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురుస్తాయని ఐఎండీ హైదరాబాద్ అంచనా వేసింది. నిర్మల్, కుమురం భీమ్, మంచిర్యాల, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లె, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, సంగారెడ్డి, భువనగిరి, నల్గొండ, సూర్యాపేట, ఖమ్మం జిల్లాల్లో వర్షాలు పడే అవకాశం ఉందని తెలిపింది.ఉష్ణోగ్రత తగ్గే అవకాశం హైదరాబాద్ చెబుతున్న వివరాల ప్రకారం, ఉరుములతో కూడిన వర్షం కారణంగా, రాష్ట్రంలో ఉష్ణోగ్రతలు 36-40 డిగ్రీల సెల్సియస్‌కు పడిపోవచ్చు. అయితే, ఈ ఉష్ణోగ్రత తగ్గుదల వర్ష సూచన చేసిన జిల్లాల్లో మాత్రమే అంచనా వేయబడింది. రాష్ట్రం మొత్తం కాదు.కాగా శనివారం జగిత్యాల, ములుగు, నల్గొండ, కరీంనగర్‌లలో 45 డిగ్రీల సెల్సియస్ కంటే ఎక్కువ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. హైదరాబాద్‌లోని చార్మినార్ వద్ద అత్యధికంగా 42.8 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదైంది. నగరంలోని బహదూర్‌పురా, షేక్‌పేట్, అంబర్‌పేట్, ఖైరతాబాద్, ముషీరాబాద్, గోల్కొండ, ఆసిఫ్‌నగర్, బండ్లగూడ, సైదాబాద్, మారేడ్‌పల్లిలో 42 డిగ్రీల సెల్సియస్ కంటే ఎక్కువ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.భారత వాతావరణ శాఖ హైదరాబాద్‌లోని వివిధ తెలంగాణ జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురుస్తాయని అంచనా వేయడంతో ఉష్ణోగ్రతలు గణనీయంగా తగ్గే అవకాశం ఉంది.

# తెలంగాణవ్యాప్తంగా ఎండలు

**హైదరాబాద్ క్విక్ టుడే** తెలంగాణవ్యాప్తంగా ఎండలు దంచికొడుతున్నాయి. ఉదయం నుంచే భానుడు నిప్పులు కురిపిస్తున్నాడు. మధ్యాహ్నానికే ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలను దాటుతున్నాయి. ఎండలతో జనం జంకుతున్నారు. మరో వైపు రాగల ఐదురోజుల్లోనూ వేడి, తేమ వాతావరణ పరిస్థితులు ఉం టాయని.. అదే సమయంలో వడగాలులు వీస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. తెలంగాణలోని చాలా జిల్లాల్లో ఉష్ణోగ్ర తలు 40 డిగ్రీలకుపైగానే నమోదయ్యాయి. ఆదివారం నల్గొండ జిల్లా మాడుగులపల్లిలో అత్యధికంగా 45.4 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రత నమోదైందని టీఎస్‌డీపీఎస్ తెలిపింది.ఆ తర్వాత అశ్వాపురం (కొత్తగూడెం) 45.3, మంగపేట (ములుగు) 45.3, తిమ్మాపూర్ (నల్గొండ) 45.2, కొత్తపల్లి గోరి (భూపాలపల్లి) 45.2, ధర్మవరం (ములుగు) 45.2, ఇబ్రహీంపేట (నల్గొండ) 45.1, అలుబాక-జెడ్ (ములుగు) 45.1, పాన్గల్ (వనపర్తి) 45.1, మాటూర్ (నల్గొండ) 45.1 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైనట్లు వాతావరణ శాఖ విభాగం వివరించింది. సోమవారం ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, మహబూబ్‌నగర్.

# సాహస బాలుడిని సన్మానించిన సీఎం రేవంత్

**నందిగామక్విక్ టుడే :** అగ్రి ప్రమాద్రం సంభవించినప్పుడు సమయస్ఫూర్తితో వ్యవహరించి ఆరుగురు ప్రాణాలను కాపాడి రియల్‌హీరో అయిన సాయి చరణ్‌పట్ల సర్వత్రా ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి. రంగారెడ్డి జిల్లా నందిగామలో అలెన్ హెూమియో అండ్ హెర్బల్స్ ఫార్మా



కంపెనీలో ఏప్రిల్ 26న భారీ అగ్నిప్రమాదం జరిగిన సంగతి తెలిసిందే. అందులో ప్రాణాపాయ స్థితిలో ఉన్న కార్మికులను పదో తరగతి బాలుడు సాయిచరణ్ కాపాడాడు. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్?ఆ బాలుడిని ముఖ్యమంత్రి వద్దకు తీసుకెళ్లారు. అనంతరం రేవంత్?రెడ్డి శాలువా కప్పి అతడిని అభినందించారు. జరిగిన అగ్నిప్రమాదంలో పలువురు ప్రాణాలు కాపాడిని సాయిచరణ్ అనే బాలుడిని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభినందించారు.

## రాముడు అందరివాడు..

# మనమూ జైశ్రీరాం అందాం

### బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు



**హైదరాబాద్ క్విక్ టుడే :** మనం సైతం జై శ్రీరామ్ అందామని.. శ్రీరామచంద్రుడు అందరివాడని.. బీజేపీ ఎమ్మెల్యేనో, ఎంపీనో కాదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు అన్నారు. రాజన్న సిరిసిల్ల వేములవాడ నియోజకవర్గం బూత్ కమిటీ సభ్యుల సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉమ్మడి రాజధాని, కేంద్ర పాలిత ప్రాంతం, డీలిమిటేషన్‌లో అన్యాయం జరగవద్దు అంటే అడ్డుకునే శక్తి కేవలం గులాబీ కండువాకే ఉందన్నారు. 2014లో బడే భాయ్.. 2024లో చోటా భాయ్ మోసం చేశారన్నారు. రూ.30లక్షల కోట్లు రోడ్ సెస్ పేరిట వసూలు చేసి అందులో సగం సొమ్ముతో అంబానీ లాంటి వాళ్లకు రుణమాఫీ చేశారని ఆరోపించారు.తెలంగాణ పుట్టుకను అవమానించిన వ్యక్తి మోదీ అని మండిపడ్డారు. పదేళ్లలో ప్రజలను మోసం చేసినవాడు నరేంద్ర మోదీ అని.. మనల్ని ప్రజలు ఓడించలేదు.. మనల్ని మనమే ఓడించుకున్నామన్నారు. కరీంనగర్ జిల్లాకు ఏం చేశారో చర్చకు సిద్ధమా బండి సంజయ్ సవాల్ విసిరారు. కరీంనగర్‌లో బీజేపీ-బీఆర్ఎస్ మధ్య పోటీ అన్నారు. పోటీలో కాంగ్రెస్ లేదన్నారు. కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి ముక్కు మొహం తెలియని వారిని తీసుకువచ్చి నిలబెట్టారని విమర్శించారు. కరీంనగర్ పార్లమెంట్‌కు జీవన్ రెడ్డి, ప్రవీణ్ రెడ్డి పోటీ చేయాలని ఉండేదని.. రేవంత్ రెడ్డి, బండి సంజయ్ మ్యాచ్ ఫిక్సింగ్‌లో కరీంనగర్‌కు డమ్మీ అభ్యర్థిని నిలబెట్టారని ఆరోపించారు.కాంగ్రెస్ అభ్యర్థికి కండువా లేకుండా తిప్పాపూర్ బస్టాండ్‌లో నిలబెడితే ఆ పార్టీ కార్యకర్తలు కూడా గుర్తించరన్నారు. 12 ఎంపీ సీట్లు బీఆర్ఎస్‌కి వస్తే రాష్ట్ర రాజకీయాలను శాసించే రోజు సంవత్సరంలోపు వస్తుందన్నారు. వరి పంటకు ఇస్తానన్న రూ.500 రూపాయల బోనస్ బోగస్ అయ్యిందని.. ఆరు హామీలు అమలుకావడం లేదన్నారు. పార్లమెంటు ఎన్నికల తర్వాత ఉచిత బస్సు ఉచిత విద్యుత్ పథకాలు కూడా మాయం అవుతాయని.. 70ఏళ్ల వయసులో తుంటి విరిగినా కేసీఆర్ బస్సు యాత్ర పేరిట జనంలో తిరుగుతున్నారన్నారు.తల్లిలాంటి పార్టీకి కష్టం వచ్చినప్పుడు పంచాయతీలు పక్కన బెట్టి ఎండను లెక్క చేయకుండా ముందుకు రావాలన్నారు.

# మహబూబాబాద్‌లో బీజేపీకి డిపాజిట్లు దక్కేనా..?






**పినపాక ఎప్రిల్ 28 క్విక్ టు డే న్యూస్ :** మహబూబాబాద్‌లో బీజేపీ అభ్యర్థి గెలుపు కోసం ఆ పార్టీ కార్యకర్తలు ఎంత కృషి చేసినా బూడిదలో పోసిన పన్నీరవుతొంది.. ఇందుకు గత శాసన సభ ఎన్నికల్లో ఆ పార్టీ అభ్యర్థికి పినపాక నియోజకవర్గం నుంచి కనీస డిపాజిట్లు కూడా రాలేదు. అప్పట్లో ఈ విషయం సర్వత్రా చర్చనీయాంశంగా మారిందిఅంతేకాదు అనేక ఆరోపణలు కూడా వెల్లువెత్తాయి. అయితే ఆ నియోజకవర్గం నుంచి ఓట్లు పడకపోవడమే ప్రధాన కారణంగా పలువురు రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. కొందరు పార్టీ శ్రేణులు, నాయకులు. ఎన్నికల ముందు చేసిన ఆర్భాటం అటు తర్వాత పోలింగ్ సందర్భంగా ఉండట్లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇటువంటి పరిస్థితుల నేపథ్యంలో గత ఎన్నికల్లో అభ్యర్థి ఓటమిని చవిచూసినట్లు అనేక ఆరోపణలు వచ్చిపడ్డాయి.ఓ శాఖలో ప్రభుత్వ ఉన్నతాధికారి భాజపా నుంచి పినపాక నియోజకవర్గం అసెంబ్లీ అభ్యర్థిగా పోటీ చేసిన విషయం తెలిసిందే. కొందరు నాయకులు, కార్యకర్తలు స్థానిక సమస్యలు పట్టించుకోకుండా, ప్రజలకు దూరంగా ఉండటం వల్ల ప్రజలు ఆ పార్టీని అంతగా పట్టించుకోరనే ఆరోపణలు అనేకం ఉన్నాయి. ఈ నేపథ్యంలో పినపాక నియోజకవర్గం లో భారతీయ జనతా పార్టీ తరఫున పోటీ చేసే అభ్యర్థుల గెలుపు పెను సవాల్ గా మారుతోందనే వాదన వినిపిస్తోంది. మరికొద్ది రోజుల్లో పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తున్న సందర్భంగా టిఆర్ఎస్ పార్టీ లో మహబూబాబాద్ ఎంపీ అభ్యర్థిగా పోటీ చేసి గెలిచిన ప్రొఫెసర్ అజ్మీర సీతారాం నాయక్ టిఆర్ఎస్ పార్టీ బి ఆర్ఎస్ పార్టీగా అవతరించిన తర్వాత కొంతకాలం పార్టీకి దూరంగా ఉంటూ కేంద్రం అధికారంలో ఉన్న దృష్ట్యా బిజెపి తీర్థం పుచ్చుకున్న ప్రొఫెసర్ సీతారాం నాయక్ మహబూబాబాద్ పార్లమెంటు అభ్యర్థిగా బరిలో నిలిచారు. అయితే పినపాక నియోజకవర్గం లో ఎక్కువగా ఓటు బ్యాంకు ఉన్నందువల్ల తప్పకుండా గెలుస్తామని ధీమాతో బిజెపి తరఫున సీతారాం నాయక్ బరిలో ఉన్నారని తెలుస్తోంది. కానీ పినపాక నియోజకవర్గం లో వేళ్ళ మీద లెక్కపెట్టే అంతా బిజెపి నాయకులు ఉన్నారని చెప్పవచ్చు. గతంలో అసెంబ్లీ లో నిలుచున్న అభ్యర్థికి కనీసం డిపాజిట్లు రాకపోవడం ఒక వింత అయితే పార్లమెంట్ అభ్యర్థికి కనీసం ఓట్లు పడే అవకాశం ఉంటుందా అన్నది పలువురు చర్చించుకుంటున్నారు. ఏది ఏమైనా నియోజకవర్గంలో నాయకత్వ లోపం ఎక్కువ ఉన్నందువల్ల బిజెపి రాబల్యం అంతగా లేదనే చెప్పుకోవాలి.

## 40 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత



**పినపాక ఎప్రిల్ 28 క్విక్ టు డే న్యూస్ :** మణుగూరు పట్టణంలోని ప్రభుత్వ వంద పడకల ఆసుపత్రికి వెళ్లే ప్రధాన రహదారిపై తెల్లవారుజాము రెండు గంటలకు గుట్ట మల్లారం కు చెందిన బుర్ర చక్రపాణి అనే వ్యాపారిమహీంద్రా వాహనంలో 40 క్వింటాల రేషన్ బియ్యం అక్రమంగా తరలించుకు పోతున్నట్లు పెట్రోలింగ్ నిర్వహిస్తున్న స్థానిక సిఐ సతీష్ కుమార్ కి సమాచారం అందడంతో వెంటనే తన సిబ్బందితో కలిసి హుటాహుటిన వెళ్లి బియ్యం వాహనాన్ని పట్టుకున్నారు. అక్రమ ంగా తరలిస్తున్న 40 కింటాల బియ్యంను పిఎస్ కు తరలించి పట్టుకున్న రేషన్ బియ్యాన్ని తదుపరి చర్యల నిమిత్తం సివిల్ సప్లై అధికారులకు అప్పగించి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## న్యాయం చేయాలంటూ పోలీస్ స్టేషన్ ఎదుట మహిళ నిరసన



**చెన్నూర్, ఏప్రిల్ 28. క్విక్ టుడే న్యూస్ :** న్యాయం చేయాలంటూ ఓ దళిత మహిళ చెన్నూరు పోలీస్ స్టేషన్ ఎదుట నిరసన వ్యక్తం చేయడం స్థానికంగా విమర్శలకు దారి తీసింది. చెన్నూరు పట్టణానికి చెందిన గడ్డం వెంకటేష్ అనే యువకుడు తన పదిహేడేళ్ల కూతురును ప్రేమ పేరుతో శారీరకంగా వాడుకొని వదిలేసాడని, న్యాయం కోసం పదిహేను రోజుల నుండి పోలీసుల చుట్టూ తిరుగుతున్నా చెన్నూరు నుండి కోటపల్లి పోలీస్ స్టేషన్ కు, కోటపల్లి నుండి చెన్నూరు పోలీస్ స్టేషన్ కు తింపుతున్నారే తప్ప పోలీసులు తమకు న్యాయం చేయడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేసింది. మహిళలు, బాలికల రక్షణ కోసం కొత్త చట్టాలు అమలులోకి తీసుకువచ్చినప్పటికీ పోలీసులు అందుకు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నారని ఆమె ఆరోపించారు. ఆమె ఆవేదన తెలుసుకున్న చెన్నూరు ప్రెస్ క్లబ్ సభ్యులు రంగ ప్రవేశం చేయగా, పోలీసులు ఆమె పిర్యాదును స్వీకరించి, బాధిత మహిళకు న్యాయం చేస్తామని హామీ ఇవ్వడంతో ఆమె నిరసన విరమించింది.

## భారత రాజ్యాంగాన్ని వ్యతిరేకించే పార్టీలను ఓడించండి

### సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులుపాలడుగు నాగార్జున

**నల్లగొండ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 28. (క్విక్ టుడే ) :** పార్లమెంటు ఎన్నికల్లో భారత రాజ్యాంగాన్ని వ్యతిరేకించి , నిర్వీర్యం చేసే పార్టీలను ఓడించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులుపాలడుగు నాగార్జున పిలునిచారు. మర్రిగూడా మండలం తిరుగండ్లపల్లి గ్రామంలో సిపిఎం అభ్యర్థి ఎండి జహంగీర్ ను గెలిపించాలని ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా నాగార్జున మాట్లాడుతూ పార్లమెంటు ఎన్నికలలో జీఎస్టీ పేరా ప్రజలపై అధిక పన్నులు మోపిందని ధరలు పెంచి ప్రజల నడ్డి విరిచిందని పెట్టుబడిదారులకు దేశ సంపద దోచుపెట్టిన మోడీ ప్రభుత్వాన్ని గద్దె దించాలని అన్నారు. దేశంలో సమతుల్యత లేని అభివృద్ధిని మోడీ చేస్తున్నారని దక్షిణ భారతదేశంలో నిధుల కేటాయింపులు నీటి కేటాయింపులు ప్రాజెక్టుల నిర్మాణం రైలు మార్గాల నిర్మాణం లేదని తెలిపారు. తీవ్రమైన నిర్లక్ష్యం వివక్షత చూపుతున్నారని తెలిపారు. కేవలం అంబానీ ఆధానీల మెప్పు కోసమే దేశ సంపదను లూటీ చేస్తున్నారని అన్నారు. జీరో అకౌంట్ ద్వారా 15 లక్షల ప్రతి అకౌంట్లో వేస్తామనే మాట జూట



అని అన్నారు. ఎన్నికలలో కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని పంటలకు 500 బోనస్ ఇవ్వాలని అన్నారు. ఏకకాలంలో పంటల రుణమాఫీ రెండు లక్షలు చేయాలని ఆరు గ్యారెంటీలను అమలు చేయడంలో నిర్లక్ష్యం వహిస్తే ప్రజల నుండి వ్యతిరేకత తప్పదని తెలియజేశారు. ఎన్నికల్లో సిపిఎం అభ్యర్థి పేద ప్రజల పక్షాన నికరంగా పోరాడే అభ్యర్థి ఎండి జహంగీర్ అని అన్నారు. సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపైన మీ అమూల్యమైన ఓట్లు వేసి సిపిఎం అభ్యర్థిని గెలిపించాలని ప్రతి ఒక్కరిని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ఏర్పుల యాదయ్య సహాయ కార్యదర్శి నీలకంఠం రాములు కాగు వెంకటయ్య, చెల్లం ముత్యాలు, నారోజు అంజయ్య,బుర్రి పెంటయ్య, లక్ష్మమ్మ, రమణమ్మ తదితరులు పాల్గొన్నారు.

## 37వ వార్డులో బిజెపి ఇంటింటి ప్రచారం



**నల్లగొండ ఏప్రిల్ 28. (క్విక్ టుడే ) :**
పట్టణ ప్రజలందరూ కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి శానంపూడి సైదిరెడ్డిని గెలిపించాలని 37 వ వార్డు కౌన్సిలర్ బొజ్జ నాగరాజు కోరారు. ఆదివారం నల్గొండ పట్టణం 37 వార్డులో ఉన్నటువంటి రవీంద్ర నగర్ కామేశ్వరరావు కాలనీ, శివాజీ నగర్ , హనుమాన్ నగర్, వివేకానంద నగర్ కాలనీలో ఇంటింటికి తిరుగుతూ బిజెపి మోడీ గవర్నమెంట్ ప్రవేశపెట్టిన అటువంటి పథకాలను వివరిస్తూ కమలం పువ్వు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకురాలు కన్మంత రెడ్డి శ్రీదేవి రెడ్డి, కూతురు విజయ, తార, రంజిత,బావని, గుండబోయిన సురేష్ యాదవ్, ఉదయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

PLOTS FOR SALE

JANAGAON TOWN
SRI SAI RAM VENTURE
జనగామ జిల్లా కేంద్రం.. నర్మెట్ట రోడ్
చదరపు గజం రూ.4500 -6500
99592 02369

PVR CONSTRUCTIONS
HOUSE FOR SALE

INDEPENDENT HOUSE
EAST - 167 SQ. YADS & WEST - 156 SQ. YADS
NEAR JODIMETLA X ROAD,
WARANGAL HIGHWAY, HYDERABAD
9885119830
7013672656
8106654775

PLOTS FOR SALE
JANAGAON TOWN
HANUMAKONDA ROAD
78930 45646
96769 74480

జన్మదిన, వివాహ
పదవీ విరమణ
శుభాకాంక్షలు
ఉద్యోగం, వ్యాపారం
రియల్ ఎస్టేట్
బహిరంగ ప్రకటనలు
జయంతి, వర్ధంతి
శ్రద్ధాంజలి, నిర్యాణము
అన్ని రకాల ప్రకటనల కోసం సంప్రదించండి
88864 60073
81259 72476

# దేశం బాగుపడాలంటే బిజెపి మూడవసారి అధికారంలోకి రావాలి

### బిజెపి నల్లగొండ పార్లమెంట్ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి





**నల్లగొండ జిల్లా ప్రతినిధి.ఏప్రిల్ 28. (క్విక్ టుడే ) :**

దేశం బాగుపడాలంటే బిజెపి మూడోసారి అధికారంలోకి రావాలని, బిజెపి అధికారంలోకి రావాలంటే ప్రజలంతా కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని బిజెపి నల్లగొండ పార్లమెంట్ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి కోరారు.నల్లగొండ మండలం కొత్తపల్లి గ్రామంలో ఎన్నికలప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి పార్లమెంట్ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ ఎలక్షన్ల ప్రచారంలో రాహుల్ గాంధీ పేరు చెప్తే ఓట్లు వేయరని, ఓట్లు వేసే పరిస్థితి లో దేశ ప్రజలు లేరని కాంగ్రెస్ నాయకులకుకూడాతెలిసిపోయింది అన్నారు.అందుకని కాంగ్రెస్ ఓట్ల కోసం రాహుల్ గాంధీ పేరు కూడా చెప్పుకోలేని నీచ స్థితికి దిగజారిపోయింది అన్నారు.కాంగ్రెస్ వస్తేస్కాములు దోచుకోవడం తప్ప అభివృద్ధి ఉండదు, కాంగ్రెస్ వస్తే వారసత్వ పాలన తప్ప ఈ దేశానికి వరిగేది ఏంలేదు అన్నారు.దేశం బాగుపడాలంటే మన భవిష్యత్తుతరాలు బాగుపడాలి అంటె మోడీ మూడో సారి అధికారం లోకి రావాలి అన్నారు.బిజెపి అధికారంలోకి రావాలంటే మీరు కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి 400 సీట్లలో మన నల్లగొండ యంపి సీటు ను కూడా ఉండేలా కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు ఈ కార్యక్రమంలో నల్గొండ మండల రాష్ట్ర కార్యదర్శి మాదగాని శ్రీనివాస్ గౌడ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కన్మంతా రెడ్డి శ్రీదేవి రెడ్డి పార్లమెంట్ కో- కన్వీనర్ పిల్లి రామరాజు భువనగిరి అసెంబ్లీ ప్రబారి పోతేపాక సాంబయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి పోతేపాక లింగస్వామి జిల్లా అధికార ప్రతినిధి పెరిక ముని కుమార్ గడ్డం మహేష్ యువ మోర్చా అధ్యక్షుడు వంగూరి రాఖి అసెంబ్లీ కన్వీనర్ గాయం భూపాల్ రెడ్డి మండల ప్రధాన కార్యదర్శి చామకూరి మహేష్ కొత్తపల్లి ప్రమోద్ కొత్తపల్లి భూత అధ్యక్షుడు జిల్లపల్లి రాజశేఖర్ మండల కోఆర్డినేటర్ ముత్యాల నాగరాజు కొత్తపల్లి వెంకట్ యువ మోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి కిరణ్ యువమోర్చా మహిళా సెల్ కన్వీనర్ అనుముల దేవి దుబ్బాక మల్లేష్ ముత్యాల శంకర్ రెడ్డి శ్రీకాంత్ వినోద్ మరియు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కామ్రేడ్ జహంగీర్ ను గెలిపించాలని ఇంటింటి ప్రచారం



**నల్లగొండ జిల్లా ప్రతినిధి.ఏప్రిల్ 28( క్విక్ టుడే ) :** నిరంతరం ప్రజా సమస్యలపై పని చేస్తున్న ప్రజా నాయకుడు భువనగిరి సిపిఎం ఎంపీ అభ్యర్థి ఎండి జహంగీర్ ని గెలిపించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చిన్నపాక లక్ష్మీనారాయణ జిల్లా కమిటీ సభ్యులు దండెంపల్లి సత్తయ్య మండల కార్యదర్శి పెంజర్ల సైదులు కోరారు. ఆదివారం కట్టంగూర్ సీపీఎం మండల కమిటీ ఆధ్వర్యంలో పందేనపల్లి, మునుకుంట్ల, ముత్యాలమ్మ గూడెం గ్రామాలలో ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడే సిపిఎం అభ్యర్థి ఎండి జహంగీర్ ని గెలిపించాలని కోరారు. బిజెపి పాలనలో దేశంలో నిరుద్యోగం ఆకలి పేదరికం పెరిగిపోయిందని పేద ప్రజల సంపదను కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తున్నారని అన్నారు. రాజ్యాంగాన్ని ధ్వంసం చేస్తూ ప్రజాస్వామిక లౌకిక విలువలను పాతరవేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. దేశంలో ప్రజల మధ్య విభజనలు తీసుకువచ్చి ప్రజల ఐక్యతకు విగాథం కలిగించే విధంగా వ్యవహరిస్తున్నారని ఇలాంటి వారికి ఈ ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని కోరారు. కాంగ్రెస్ అవకాశవాద రాజకీయాలు చేస్తూ ఇచ్చిన హామీలు అమలు చేయకుండా ప్రజల్ని మభ్యపెట్టే ప్రయత్నం చేస్తుందని అన్నారు. అవకాశవాద, మతోన్మాద రాజకీయాలను ఓడించి నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజల అభివృద్ధి కోసం ఉద్యమిస్తున్న సిపిఎం పార్టీ సుత్తి కొడవలినక్షత్రం గుర్తుకు ఓట్లు వేసి గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం కట్టంగూర్ జోన్ కన్వీనర్ కట్ట బక్కయ్య ,ఈదులూరు జోన్ కో కన్వీనర్ ఉడుగుంట్ల రామకృష్ణ ,మండల కమిటీ సభ్యులు జాల రమేష్, ఊట్కూరి సుజాత శ్రీనివాస్ ఉట్కూరి యాదయ్య పన్నాల చిన్న వెంకులు ఇస్తారి యాదయ్య ముసుకు రవీందర్ సర్వయ్య, అక్కినపల్లి నరసింహ సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

## గుండెపోటుతో విద్యాసాగర్ రెడ్డి మృతి



**నల్లగొండ. ఏప్రిల్ 28. (క్విక్ టుడే) :**

తెలంగాణ శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి బావ చిట్యాల మండలం వణిపాకల గ్రామానికి చెందిన కర్నాటి విద్యాసాగర్ రెడ్డి ఆదివారం గుండెపోటు తో స్వర్గస్థులైనారు . ఈ విషయం తెలియగానే గుత్తా సుఖేందర్ రెడ్డి ,గుత్తా అమిత్ రెడ్డి నల్గొండలోని వారి స్వగృహానికి వెళ్లి , విద్యాసాగర్ రెడ్డి పార్థివదేహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించినారు, వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు.

## గ్యాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత ఓటుతో గెలిపించాలి

### నల్లగొండ కాంగ్రెస్ గ్యాడ్యు యేట్ అభ్యర్థి తీన్మార్ మల్లన్న



**నల్లగొండ జిల్లా ప్రతినిధి. ఏప్రిల్ 28. (క్విక్ టుడే ) :** పట్టభద్రుల ఎన్నికలలో మొదటి ప్రాధాన్యత ఓటు వేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా తనను గెలిపించాలని ఖమ్మం, వరంగల్, నల్లగొండ గ్యాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న( చింతపండు నవీన్) కోరారు. ఆదివారం సూర్యాపేటలోని మాజీమంత్రి,సూర్యాపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ రాంరెడ్డి దామోదర్ రెడ్డి మద్దతు కోరుతూ ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నుండి గ్యాడ్యుయేట్ ఎమ్మెల్సీ గా పోటీలో నిలబడుతున్నానని తెలిపారు. వచ్చే నెల 27న జరిగే గ్యాడ్యుయేట్ ఎన్నికలలో సూర్యాపేట, తుంగతుర్తి నియోజక వర్గాల నుండి ఓటర్లు కాంగ్రెస్ పార్టీకి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజారిటీ వచ్చేలా కృషి చేయాలని కోరారు. రాంరెడ్డి దామోదర్ రెడ్డి ఆశీస్సులతో మే 3న నల్లగొండలో నామినేషన్ వేయబోతున్నట్లు తెలిపారు. నామినేషన్ కార్యాక్రమంలో కాంగ్రెస్ కార్యాకర్తల పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. మాజీ మంత్రి. కాంగ్రెస్ పార్టీ సూర్యాపేట నియోజకవర్గం ఇంచార్జ్ రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రజలను మోసం చేసిన పార్టీ బీఆర్ఎస్ పార్టీ అని, గ్యాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో క్యాండిడేట్లు దొరికే పరిస్థితి లేదని అన్నారు. రానున్న పట్టభద్రుల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ భారీ మెజారిటీతో గెలుస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. రాబోయే గ్యాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్న భారీ మెజారిటీతో గెలుస్తారని ధీమా వ్యక్తం చేశారు. మే 3న నిర్వహించే నామినేషన్ కార్యాక్రమనికి సూర్యాపేట, తుంగతుర్తి ప్రాంతాల నుండి పెద్ద ఎత్తున కాంగ్రెస్ కార్యాకర్తలు పాల్గొంటారని వెల్లడించారు. పార్లమెంట్ ఎన్నికల అనంతరం ప్రతి ఓటరును కలిసే విధంగా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ చెప్పింది చేస్తదని, చేసేది చెప్తుందని, ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తుందన్నారు.

## దేవాలయాలను సందర్శిస్తే మానసిక ప్రశాంతత

### బిజెపి నల్లగొండ పార్లమెంట్ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి



**నల్లగొండ జిల్లా ప్రతినిధి.ఏప్రిల్ 28. (క్విక్ టుడే ) :** ప్రతి ఒక్కరు దేవాలయలను సందర్శించడం ద్వారా మానసిక ప్రశాంతత నెలకొంటుందని బిజెపి నల్లగొండ పార్లమెంట్ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి అన్నారు. నల్లగొండ జిల్లా కనగల్ మండలం బుడమర్లపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ సీతాసమేత శ్రీ రామచంద్ర, లక్ష్మణ, భక్తంజనేయ భవాని శంకర,నవగ్రహ,ధ్వజస్తంభ,శిఖర ప్రతిష్ట మహోత్సవం కార్యక్రమానికి నల్లగొండ బీజేపీ పార్లమెంట్ అభ్యర్థి శానంపూడి సైది రెడ్డిహాజరైనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలందరూ దేవాలయాలను సందర్శించడం విధిగా అలవర్చుకోవాలన్నారు. తద్వారా ఆధ్యాత్మికత భక్తి భావం పొందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీదేవి జిల్లా అధ్యక్షులు వర్షిత్ రెడ్డి, నల్లగొండ పార్లమెంట్ కో కన్వీనర్ పిల్లి రామరాజు యాదవ్ మండల నాయకులు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## రూ. 11. 7 కోట్ల విలువైన నగదు, మద్యం, ఇతర వస్తువుల స్వాధీనం

### నల్లగొండ జిల్లా ఎస్పీ చందనా దీప్తి



**నల్లగొండ జిల్లా ప్రతినిధి. ఏప్రిల్ 28.( క్విక్ టుడే) :** పార్లమెంట్ ఎన్నికల నిర్వహణలో బాగంగా జిల్లా వ్యాప్తంగా పటిష్ఠమైన తనిఖీలు నిర్వహిస్తూ 11 కోట్ల,7 లక్షల,41 వేల రూపాయలు నగదు,మద్యం,ఇతర వస్తువుల,స్వాదీనం చేసుకున్నట్లు జిల్లా ఎస్పీ చందనా దీప్తి వెల్లడించారు ఆదివారం ఆమె మీడియాతో మాట్లాడారు. ఎన్నికలు నేపథ్యంలో అంతరాష్ట్ర సరిహద్దు వెంటనిఘా ఉంచామని, సరిహద్దు వెంట, వాడపల్లి, అడవిదేవులపల్లి టెయిల్ పాండ్, నాగార్జున సాగర్ అంతరాష్ట్ర ఇంటిగ్రేటెడ్ చెక్ పోస్ట్ లు ఏర్పాటు చేసి అక్రమ రవాణా అడ్డుకుంటున్నమని అన్నారు.ఆంధ్రా రాష్ట్ర అధికారులతో సమన్వయంతో పని చేస్తూ అంతరాష్ట్ర సరిహద్దు చెక్ పోస్ట్ లకు అనుబంధంగా అంతర్ జిల్లా సరిహద్దు చెక్ పోస్ట్ లు ఎన్.హెచ్ 65 పై కేతపల్లి టోల్ ప్లాజా,చిట్యాల పోలీసు స్టేషన్ వట్టిమర్తి వద్ద,మాల్ వద్ద,డిండి పోలీసు స్టేషన్ పరిదిలో ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. పారామిలిటరీ సిబ్బంది, ఇతర శాఖలకు చెందిన అధికారుల సహాయంతో జిల్లా అంతటా ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తున్నామన్నారు. ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిన నాటి నుండి ఇప్పటి వరకు జిల్లా వ్యాప్తంగా 11 కోట్ల పై బడి నగదు,మద్యం,ఇతర వస్తువులు సీజ్ చేయడం జరిగిందని తెలిపారు.

## పోలింగ్ కేంద్రాల్లో అవసరమైన మౌలిక వసతులు కల్పించాలి

### ఎన్నికల సాధారణ పరిశీలకులు మనోజ్ కుమార్, మాణిక్యరావు, సూర్యవంశి



**నల్లగొండ జిల్లా ప్రతినిధి. ఏప్రిల్ 28. ( క్విక్ టుడే):** లోక సభ ఎన్నికల సందర్భంగా పోలింగ్ కేంద్రాలలో అవసరమైన మౌలిక వసతులను కల్పించాలని కేంద్ర ఎన్నికల సంఘం ద్వారా జిల్లాకు నియమించబడిన ఎన్నికల సాధారణ పరిశీలకులు మనోజ్ కుమార్ మాణిక్ రావు సూర్యవంశి అన్నారు. ఆదివారం అయన నల్గొండ పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని నేరేడుచర్ల, గరిడేపల్లి ,చింతలపాలెం తదితర మండలాలలో పోలింగ్ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసి మే 13వ తేదీ నిర్వహించనున్న పోలింగ్ సందర్భంగా ఓటర్ల కోసం చేసిన మౌలిక సదుపాయాలను పరిశీలించారు. పోలింగ్ రోజు ఓటర్లు ఇబ్బంది పడకుండా నీడ కోసం టెంట్లు వేయించాలని, తాగునీరు, దివ్యంగా ఓటర్లకు వీల్ చైర్లు ఏర్పాటు చేయాలని సూచించారు. మట్టపల్లి వద్ద అంతర్రాష్ట్ర సరిహద్దు చెక్ పోస్ట్ ను ఆయన తనిఖీ చేసి చెక్ పోస్ట్ నిర్వహణ తీరును పరిశీలించారు. హుజూర్ నగర్ లో స్ట్రాంగ్ రూమ్ తో పాటు, డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాన్ని సైతం ఆయన తనిఖీ చేశారు. ఓటర్లందరికి ఓటర్ చీటీలు అందేలా చూడాలని, అదేవిధంగా ప్రతి ఒక్కరు పోలింగ్ లో పాల్గొనే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. మే 13వ తేదీ లోక సభ ఎన్నికల పోలింగ్ నిర్వహించే విషయాన్ని ప్రత్యేకించి ఓటర్లందరికి తెలియజేయాలని అన్నారు. ఆయా మండలాల తహసిల్దార్లు తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్ అభ్యర్థి రఘువీర్ రెడ్డిని దేశంలోనే అత్యధిక మెజార్టీతో గెలిపిద్దాం

### మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి



**నల్లగొండ జిల్లా ప్రతినిధి.ఏప్రిల్ 28.(క్విక్ టుడే) :** నల్లగొండ లోకసభ ఎన్నికల ప్రచారంలో భాగంగా.... ఆదివారం అడవి దేవులపల్లి మండలంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డి గకి మద్దతుగా పెద్ద ఎత్తున ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలోమిర్యాలగూడ శాసనసభ్యులు లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.అభివృద్ధి ప్రధాత కుందూరు జానారెడ్డి గత నాలుగు దశాబ్దాలుగా నల్లగొండ జిల్లా అభివృద్ధికి ఎంతో కృషి చేశారు అన్నారు.సుదీర్ఘ కాలం క్యాబినెట్ మంత్రిగా వ్యవహరించిన జానా రెడ్డి జిల్లాలోనే కాదు, రాష్ట్రంలో నే అభివృద్ధి చేయడంలో ఆదర్శ నాయకుడు.గత 15 సంవత్సరాలుగా జానా రెడ్డి అడుగుజాడల్లో, ప్రజాక్షేత్రంలో నిలిచిన నల్లగొండ కాంగ్రెస్ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డి ని దేశంలోనే అత్యధిక మెజారిటీతో గెలిపిద్దామని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రఘువీర్ రెడ్డి మాట్లాడుతూ.. నల్లగొండ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహించిన ప్రముఖుల వారసత్వాన్ని నిలబెడతానని అన్నారు. నియోజకవర్గ సమస్యలు పార్లమెంట్ లో ప్రస్తావించి, జిల్లా మంత్రులు, ఎమ్మెల్యేల సహకారంతో నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తాను. గత అసెంబ్లీ ఎన్నికలలో కెసిఆర్ నియంత పాలనకు అంతం పలికిన విధంగానే, ప్రస్తుతం మోడీ పాలనకు కూడా చరమగీతం పాడుదాం అని విజ్ఞప్తి చేస్తున్నాను అన్నారు. బిజెపి, మోడీ నియంతృత్వ వైఖరితో, భారతదేశ ప్రజాస్వామ్యం మునుపెన్నడూ లేనంత ప్రమాదంలో పడింది అన్నారు .నిరుద్యోగం, పేదరికం, అధిక ధరల పెరుగుదలకు కారణమైన బిజెపి, మోడీ ని గద్దె దింపి, ప్రజా సంక్షేమ పాలన కొరకు కాంగ్రెస్ పార్టీని గెలిపించుకుందామని రఘువీర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కాంగ్రెస్ శాసనసభ పక్ష నాయకులు కుందూరు జానారెడ్డి డిసిసి అధ్యక్షులు శంకర నాయక్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, మండల నాయకులు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని దిగ్విజయం చేశారు.

## పీర్జాదిగూడలో నూతన సమన్వయ కమిటీల ఏర్పాటు





పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మేయర్ జక్క వెంకట్ రెడ్డి, పార్టీ అధ్యక్షులు బండారి రవీందర్ ఆధ్వర్యంలో నూతన సమన్వయ కమిటీల ఏర్పాటులో భాగంగా నిర్వహించిన సమావేశంలో 1వ డివిజన్ బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు,పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాలొన్ని సమగ్రంగా చర్చించి 1డివిజన్ నూతన అధ్యక్షుడిగా కె. ఆంజనేయులు ను ఎన్నుకోవడం జరిగింది. అనంతరం నూతన కమిటీ సభ్యులను మల్కాజ్గిరి పార్లమెంట్ అభ్యర్థి రాగిడి లక్ష్మా రెడ్డి శుభాకాంక్షలు తెలియజేసి బీఆర్ఎస్ పార్టీ బలోపేతం చేయడంతో పాటు పార్లమెంట్ ఎన్నికల్లో ప్రచారం నిర్వహించి గెలుపే లక్ష్యంగా కృషి చేయాలన్నారు.

జనరల్ సెక్రెటరీగా జి. గోపాల్ రెడ్డి, .యూత్ అధ్యక్షులుగా అక్షిత్ యాదవ్, జనరల్ సెక్రెటరీగా రమేష్, ఎస్సి సెల్ అధ్యక్షులుగా రామకృష్ణ, ఎస్టీ సెల్ అధ్యక్షులు గా రామ్ నాయక్ , అడ్వైసర్లు గా చిరంజీవులు, రమణ రెడ్డి ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...త్వరలో డివిజన్ పూర్తి స్థాయి కమిటీ ఏర్పాటు చేసి పార్టీని బలోపేతం చేయడంలో అందరం కలిసి సమిష్టిగా కృషి చేస్తామని, తమపై నమ్మకంతో ఈ అవకాశానికి కల్పించినందుకు మేయర్, పార్టీ అధ్యక్షులు, కార్పొరేటర్లు, డివిజన్ నాయకులకు, పార్టీ శ్రేణులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఏనుగు మనోరంజన్ రెడ్డి, బీఆర్ఎస్ మహిళా అధ్యక్షులు నిర్మల,పన్నాభాయ్,శ్యామల సాయిలు,నరసింహ, ప్రశాంత్, కైసర్, వెంకన్న,ఇతర కాలనీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నన్ను గెలిపించండి ఉమ్మడి ఖమ్మం జిల్లా రూపు రేఖలు మారుస్తా అంటున్న రఘురాం రెడ్డి



**దమ్మపేట: ఏప్రిల్ 28 ,** దమ్మపేట మండల కేంద్రంలో అశ్వారావుపేట శాసన సభ్యులు జారే ఆదినారాయణ అధ్యక్షతన ఖమ్మం ఎంపీ అభ్యర్థి రామసహాయం రఘురాం రెడ్డి విస్తృత ప్రచార కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమం లో భారీగా జన సమూహం కనపడింది మరియు కార్యకర్తలు నాయకులు అభిమానులు పాల్గొన్నారు.

## ఇంటర్ పరీక్షల్లో స్టేట్ ఫస్ట్ ర్యాంక్ సాధించిన



## సున్నం మహేష్ కు ఘన సన్మానం

**జూలూరుపాడు ఏప్రిల్,28:**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండల పరిధిలోని పాపకొల్లు గ్రామానికి చెందిన సున్నం పిచ్చాచారి తనయుడు సున్నం మహేష్ ఏన్కూర్ మండల కేంద్రంలోని టీఎస్ఆర్జెసి కళాశాల నందు ఇంటర్ ఫస్టియర్ విద్యను అభ్యసిస్తూ 2024 ఇంటర్ పరీక్షల్లో ఎంపీసీ 470 మార్కులకు గాను 468 మార్కులతో స్టేట్ ఫస్ట్ ర్యాంకర్ గా నిలిచి పాపకొల్లు గ్రామానికి మంచి పేరు ప్రఖ్యాతలు తెచ్చిన సందర్భంగా ఆదివారం పాపకోల్లు గ్రామంలోని శ్రీ ఉమా సోమలింగేశ్వర స్వామి వారి దేవస్థానం నందు కాంగ్రెస్ పార్టీ నాయకులు సున్నం మహేష్ ను ఘనంగా సన్మానించి, మిఠాయిలు పంచి శుభాకాంక్షలు తెలిపారు.
ఈ కార్యక్రమంలో టిపిసిసి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ నవీన్ రాథోడ్, జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ ప్రధాన కార్యదర్శి కోదుమూరి కోటేశ్వరరావు, కాంగ్రెస్ నాయకులుధర్మరాజుల వెంకటనారాయణ, జిల్లాఓబీసీ సెల్ ఉపాధ్యక్షులుఅరిగేల నరసింహారావు,జిల్లాఎస్టీ సెల్ కార్యదర్శి గూగులోత్ శ్రీనివాసరావు, సున్నం పిచ్చాచారి,కృష్ణార్జున, దయాకర్ మరియు తదితరులు పాల్గొన్నారు.



## ఖమ్మం పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి రామసహాయం రఘురామిరెడ్డి అత్యధిక మెజారిటీ తో గెలిపిస్తాం

**ములకలపల్లి ఏప్రిల్ 28/** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట నియోజకవర్గం ములకలపల్లి మండలంనర్సాపురం గ్రామం కొట్టమ్మ గుడ్డి వద్ద పూజ కార్యక్రమం నిర్వహించిన ముల్కలపల్లి కాంగ్రెస్ నాయకులుభద్రాద్రి కొత్తగూడెం జిల్లా ములకలపల్లి మండలం నర్సాపురం గ్రామంలో కోటమ్మ గుడ్డి వద్ద ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి రామసహాయం రఘురామిరెడ్డి గారు వచ్చే ఎన్నికల్లో అత్యధిక మెజారిటీ తో గెలవాలని ముల్కలపల్లి మండల కాంగ్రెస్ నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.
ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొప్పుల రాంబాబు,కుంజ వెంకట్,మడకం శ్రీను,మడకం రవి,సున్నం నాగేష్,మడకం. నరసింహారావు,సురభి రాజేష్ ,జలగం. శ్రీనివాస్పెనుబల్లి వెంకటేష్,మరీదు నాగు,గాదెగోని జగదీశ్,కుంజ వినోద్ ,కాటారపు వెంకటరావుతదితరులు పాల్గొన్నారు.

## భానుడి భగభగ





**అన్నపురెడ్డిపల్లి, ఏప్రిల్ 28 //** కొద్ది రోజులుగా మండల వ్యాప్తంగా భానుడు భగ భగ మంటున్నాడు. ఉదయం 10:30 గంటలు దాటితే రోడ్డుపై జనసంచారం పలచబడుతోంది. 12.30 గంటలు దాటితే వీధులన్నీ నిర్మానుష్యంగా మారుతున్నాయి. కొద్ది రోజులుగా మండలం లో రోజు వారీ ఉష్ణోగ్రత 40 నుంచి 42 డిగ్రీలు రోజువారీ వేడి గాలులు మాత్రం తగ్గడంలేదు. వడదెబ్బకు గురై ఆసుపత్రులకు వచ్చేవారి సంఖ్య రోజు రోజు కూ పెరుగుతోంది. మండల కేంద్రం లో మధ్యాహ్నం అయితే చాలు జనసంచారం లేక వెలవెలబోతున్నాయి. మొత్తంమీద ఎండ వేడికి సాధారణ జనం అల్లాడిపోతున్నారు.రానున్న నెల రోజులు జాగ్రత్తలు పాటించకపోతే అనారోగ్యానికి గురి అయ్యే అవకాశం ఉంటుంది అంటున్న వైద్యులు గత కొన్ని రోజులుగా ఎండలు తీవ్రంగా వస్తున్న వేల మండల వైద్యా అధికారి డాక్టర్ ప్రియాంక మిడియ తో మాట్లాడుతూ. ప్రజలు అత్యవసరమైతేనే తప్ప ఇంటి నుంచి బయటకు రాకుండా ఉండాలని ఒకవేళ తప్పని పరిస్థితుల్లో రావలసి వస్తే తలకు టోపీ లేదా కండువ లాంటివి పెట్టుకొని రావాలని సూచించారు.
అలాగే ఒక మనిషి రోజు కీ వచ్చేసి ఆరు లిటర్ల నీరు త్రాగాలి అని తెలియపరిచారు. ముఖ్యంగా రోగులు, చిన్నపిల్లలు, ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం మూడు గంటల వరకు బయటకు రాకుడదు అని చెప్పారు. సాధ్యమైనంత వరకు కొబ్బరి నీరు మజ్జిగ తాగుతూ ఉండాలి అని పేర్కొన్నారు. వడ దెబ్బ కు గురైనా రోగుల కోసం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం

# బీఆర్ఎస్ పార్టీ త్వరలో కనుమరుగవడం ఖాయం

## భువనగిరి పార్లమెంట్ ఇన్ఛార్జి, ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి

**నల్లగొండ జిల్లా ప్రతినిధి. ఏప్రిల్ 28.(క్విక్ టుడే ) :** భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పార్టీ త్వరలో పూర్తిగా కనుమరుగవుతుందని భువనగిరి పార్లమెంట్ ఎన్నికల ఇన్చార్జి, శాసనసభ్యుడు కోమటి రెడ్డి రాజగోపాల్ రెడ్డి జోస్యం చెప్పారు. పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో భాగంగా మండల కేంద్రం బీబీనగర్ లోని పోచంపల్లి చౌరస్తాలో ఆయన ఆదివారం సాయంత్రం జరిగిన కార్నర్ మీటింగ్ లో మాట్లాడుతూ సంచలన వ్యాఖ్యలు చేశారు. తాను ఎక్కడికి వెళ్లినా ప్రజానీకం హెూం మంత్రి... హెూం మంత్రి అంటున్నారని, అయితే తాను ఎవరినీ అనమని చెప్పలేదని అన్నారు. ప్రభుత్వంలో తాను హెూం మంత్రిని అయితే మాత్రం, కేసీఆర్ కుటుంబాన్ని మొత్తం జైల్లోకి పంపిస్తానని అన్నారు. ఫోన్ ట్యాపింగ్ కేసు అనేక మలుపులు తిరుగుతోందని, రాష్ట్రంలో ఫోన్ ట్యాపింగ్, దొంగ ఓట్లతో అసెంబ్లీ ఎన్నికలలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు గెలిచారని అన్నారు. ఫోన్ ట్యాపింగ్ అంశం కోర్టులో రుజువైతే 30 మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేల సభ్యత్వం రద్దుకానుందని రాజగోపాల్ రెడ్డి అన్నారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో నాటి ముఖ్యమంత్రి సహా,



పలువురు ప్రజాప్రతినిధులు జైలుకు పోవడం తథ్యమని అన్నారు. గతంలో ఏళ్లక్రితం కాంగ్రెస్ పార్టీ హయాంలో నిర్మాణమైన నాగార్జున సాగర్ ప్రాజెక్టు ఇప్పటికీ రైతులకు ఎనలేని సేవలందిస్తూ చెక్కు చెదరకుండా ఉందని అన్నారు. అలాంటిది ఏడాది క్రితమే నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతి కారణంగానే పగుళ్లు ఇచ్చిందని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు 1,50,000 కోట్లు కేటాయించిన గత ప్రభుత్వం, భువనగిరి ప్రాంత అభివృద్ధికి రూ.500 కోట్లు కేటాయించలేదని అన్నారు. కేవలం పర్సంటేజీలు వచ్చే ప్రాజెక్టులకే బీఆర్ఎస్ హయాంలో ప్రాధాన్యం దక్కిందని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతి ఊబిలో కేసీఆర్, హరీశ్ రావు కూరుకుపోవడం తథ్యమని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఈ ప్రాంతం నుంచి మంత్రిగా పనిచేసిన జగదీశ్వర్ రెడ్డి, మందులో సోడా పోయడం తప్ప ఈ ప్రాంత అభివృద్ధికి ఏమీ చేయలేదని విమర్శించారు. పది సంవత్సరాలు రుణమాఫీ చేయలేని దద్దమ్మలు కేవలం మూడు నెలలు ఆగలేకపోతున్నారని బీఆర్ఎస్ నాయకులపై రాజగోపాల్ రెడ్డి విరుచుకుపడ్డారు. రాజగోపాల్ రెడ్డి ప్రసంగించినంత సేపు కాంగ్రెస్ కార్యకర్తలు కేరింతలు కొట్టారు. భువనగిరి పార్లమెంటుకు కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, ఈ సందర్భంగా రాజగోపాల్ రెడ్డి, చామల కిరణ్ కుమార్ రెడ్డి, కుంభం అనిల్ కుమార్ రెడ్డిని భారీ గజమాలతో స్థానిక కాంగ్రెస్ నాయకులు సత్కరించారు. ఈ కార్యక్రమంలో భువనగిరి పార్లమెంట్ ఎన్నికల ఇన్చార్జి, ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి, పార్లమెంట్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డిలతో పాటు ఉమ్మడి నల్లగొండ జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ కసిరెడ్డి నారాయణ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు పంజాల రామాంజనేయ గౌడ్, పొట్టోళ్ల శ్యామ్ గౌడ్, గోలి పింగళ్ రెడ్డి, సురకంటి సత్తిరెడ్డి, నరేందర్ రెడ్డి, వేణుగౌడ్, దండెం ప్రభాకర్, పెంటయ్య, అచ్చయ్య గౌడ్, ఆగమయ్య గౌడ్ పాల్గొన్నారు.

## ఖమ్మంకాంగ్రెస్ పార్టీ ఎంపీఅభ్యర్థి రామసహాయంరఘు రామిరెడ్డిగారికార్నర్ మీటింగ్ విజయవంతం చేయగలరు

### ఎస్సీసెల్ మండలఅధ్యక్షులు పాలకుర్తి.రవి



**ములకలపల్లి ఏప్రిల్ 28**భద్రాద్రి కొత్తగూడెంజిల్లా అశ్వారావుపేట నియోజకవర్గం ములకలపల్లి మండలం లోరేపుఅనగా సోమవారం మధ్యాహ్నం 12:00గంటల కుజరిగే ఖమ్మంకాంగ్రెస్ పార్టీ ఎంపీఅభ్యర్థిరామసహాయం రఘురామిరెడ్డిగారిమీటింగ్ కుకాంగ్రెస్ పార్టీనాయకులు కార్యకర్తలుమరియుఅనుబంధ సంఘాలనాయకులుమాజీజిసర్పంచ్ లుమాజీ ఎంపీటీసీలు అభిమానులుఅధిక సంఖ్యలో పాల్గొనికార్యక్రమాన్ని విజయవంతం చేయగలరనికోరుకుంటున్నఎస్సి సెల్ మండల అధ్యక్షులు పాలకుర్తి.రవి

## అంకంపాలెం లో అశ్వారావుపేట నియోజకవర్గ స్థాయి క్రికెట్ టోర్నమెంట్



**దమ్మపేట ఏప్రిల్ 28/**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం అంకంపాలెం ఫ్రెండ్స్ యూత్ నిర్వహించిన అప్పారావు -దిలీప్ మెమోరియల్ నియోజకవర్గ క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు బహుమతుల ప్రధానోత్సవం కార్యక్రమానికి ములకలపల్లి కాంగ్రెస్ యువజన నాయకులుకుంజ వెంకట్మడకంరవిమడకంనరసింహారావు కుంజవినోద్ పాల్గొన్నారు.

## దమ్మపేట లో 138వ మేడే కార్యక్రమాన్ని ఘనంగా జరపాలని కోరిన సిపిఎం పార్టీ యార్లగడ్డ



**దమ్మపేట:ఏప్రిల్28,** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట నియోజకవర్గం దమ్మపేట మండలంలో 138వ మేడే కార్యక్రమాన్ని గ్రామ గ్రామాన జరపాలని నరేంద్ర మోడీ విధానా లను ఎండగడుతూ ప్రచారం చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు యార్లగడ్డ భాస్కరరావు పిలుపునిచ్చారు దేశంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వ కార్మిక వర్గంపై తీవ్రమైన దాడి కొనసాగిస్తున్నారని కార్మిక వర్గ అనేక పోరాటాలకు త్యాగాలతో సాధించుకున్న 44 కార్మికచట్టాలను నాలుగు కోడులుగా కుదించి కార్మికులను బానిసలుగా మార్చే కుట్ర చేస్తున్నారు ఇప్పటికే ప్రభుత్వ సంస్థలను ప్రైవేటు వర్గీకరణ చేస్తున్నారని గత పది ఏళ్ల కాలంలో అధికారంలో ఉండి నిరుద్యోగం దరిద్రం పెరిగిందని ధరలు విపరీతంగా పెరిగాయని అన్నారు బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వ మత విధ్వంసాలను రెచ్చగొడుతూ ప్రజల మధ్య చిచ్చు పెడుతూ ఐక్యతను దెబ్బతీసే కుట్రను చేస్తుందన్నారు నరేంద్ర మోడీ ప్రభుత్వ ప్రయత్నాలు కొనసాగిస్తుందని అందులో భాగంగానే కార్పొరేట్ శక్తులను భుజాన వేసుకొని ఏజెన్సీ గ్రామాలను కాలు కింద పెట్టి తొక్కేస్తుందన్నారు అనంతరం సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యుడు తంగెళ్లమూడి శివకృష్ణ మాట్లాడుతూ దమ్మపేట మండలంలో అన్ని గ్రామ పంచాయతీ కార్మికులు పెయింటర్ వర్కర్స్ ఆటో వర్కర్స్ యూనియన్ ఏ ఎన్ ఎం మరియు అంగన్వాడీ టీచర్స్ భవన నిర్మాణ కార్మికులు 138వ మేడే ఉత్సవాల్లో పాల్గొనాలని కోరార్ను



## వీరు అసలైన వీరనారీ మ ణులు....

ఇండియా... పాకిస్తాన్ బోర్డర్ రాజస్థాన్ లోని బద్మేర్ లో 48ళీ ఎండలో విధి నిర్వహణ లో నడి రోడ్డుపై ఆహారం తింటున్న భారత ఆర్మీ మహిళా జవాన్ లు.మేకప్ లు వేసుకొని... అర్ధ నగ్న దుస్తుల్లో డాన్సులు వేసే వారిని కాదు మీరు అభిమానించాల్సింది..

## వైసిపిని వీడి టీడీపీలో చేరిన పెట్నీకోట వైసీపీ నాయకులు, కార్యకర్తలు





**కొలిమిగుండ్ల, ఏప్రిల్ 28:** బనగానపల్లె తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన చేరికల కార్యక్రమంలో గొంగటి హుస్సేన్ రెడ్డి ఆధ్వర్యంలో కొలిమిగుండ్ల మండలం, పెట్నీకోట గ్రామానికి చెందిన ఆకుల వెంకట శివ రెడ్డి, కొప్పుల శివరామి రెడ్డి, నామల రవీంద్ర, దూదేకుల దస్తగిరి, గొంగటి వెంకటరామిరెడ్డి, గొంగటి నాగిరెడ్డి, గొంగటి పవన్ కళ్యాణ్ రెడ్డి, కుమ్మరి సుబ్బారాయుడు, కదిరి కృష్ణారెడ్డి, కొప్పుల నాగేంద్ర రెడ్డి, మంగలి లక్ష్మి నారాయణ, మంగలి మహేష్, వంగళ సాయి కుమార్ రెడ్డి తదితర 30 కుటుంబాలకు చెందిన వైసీపీ నాయకులు, కార్యకర్తలు బనగానపల్లె టీడీపీ అభ్యర్థి బీసీ జనార్దన్ రెడ్డి సమక్షంలో టీడీపీ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా టీడీపీలో చేరిన వారు మాట్లాడుతూ.. 2024 ఎన్నికల్లో ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడుని, బనగానపల్లె శాషణ సభ్యులుగా బీసీ జనార్దన్ రెడ్డిని గెలిపించుకోవడమే తమ ధ్యేయంమని తెలిపారు. చంద్రబాబు ప్రకటించిన సూపర్ 6 పథకాలతోనే నిజమైన సంక్షేమం ఆంధ్రప్రదేశ్ కి వస్తుంది అని తెలిపారు.అనంతరం బీసీ జనార్ధన్ రెడ్డి గారు మాట్లాడుతూ పార్టీలో చేరిన వారికి సముచిత ప్రాధాన్యత ఇస్తామని హామీ ఇచ్చారు. అందరం 20 రోజులు కష్టపడి తెలుగుదేశం పార్టీని గెలిపించుకుందామని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలొ తెలుగుదేశం తెలుగు పార్టీ నాయకులు, కార్యకర్తలు, బీసీ అభిమానులు పాల్గొన్నారు.


## కనకాద్రిపల్లె గ్రామంలో టిడిపి ఇంటింటా ఎన్నికల ప్రచారం





**కొలిమిగుండ్ల, ఏప్రిల్ 28, :** కొలిమిగుండ్ల మండలంలోని కనకాద్రిపల్లె గ్రామంలో గ్రామ టిడిపి నాయకుడు విఆర్. లక్ష్మీరెడ్డి ఆధ్వర్యంలో నాయకులు కార్యకర్తలు కలిసి ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అనంతరం వి ఆర్ లక్ష్మీరెడ్డి గ్రామంలో ప్రజల దగ్గరికి వెళ్లి వారి సమస్యలు తెలుసుకుని రానున్న ఎన్నికల్లో ప్రజలంతా కలిసి సైకిల్ గుర్తుకు ఓటు వేసి టిడిపి అభ్యర్థి బీసీ జనార్దన్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో విఆర్. లక్ష్మీరెడ్డి, వెంకట మల్లారెడ్డి, పెద్దిరెడ్డి, రామిరెడ్డి, సర్పంచ్ శివశంకర్, జగన్, టిడిపి మహిళా నాయకురాలు రమణమ్మ, ఓబులేసు, ఇంకా తదితర నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## తెలంగాణలో రాష్ట్రం రెండు రోజుల పాటు వర్ష సూచన



**హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్ర ప్రజలకు గుడ్ న్యూస్ చెప్పింది హైదరాబాద్ వాతావరణ శాఖ. తెలంగాణలో మళ్లీ వర్షాలు పడనున్నట్లు తెలిపింది. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో విపరీతంగా ఎండలు కొడుతున్న సంగతి తెలిసిందే.దీంతో జనాలు బయటికి రావడానికి భయపడిపోతున్నారు. ఈ క్రమంలో వాతావరణ శాఖ చల్లటి కబురు చెప్పింది. తెలంగాణలోని పలుచోట్ల తేలికపాటి నుంచి మోస్తారు వర్షాలు కురుస్తాయని వెల్లడించింది.రాష్ట్రంలోని అదిలాబాద్, అసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, సిరిసిల్ల, కరీంనగర్ జిల్లాల్లో ఉరుములు మెరుపులతో కూడిన భారీ వర్షాలు కురుస్తాయని స్పష్టం చేసింది.



## ఏనుమాముల ఎన్నికల స్ట్రాంగ్ రూమ్ వద్ద విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ గన్ మిస్ ఫైర్...

**వరంగల్:** ఎన్నికల బందోబస్త్ కోసం 21 రోజులు నుండి విధులు నిర్వహిస్తున్న AR కానిస్టేబుల్ రాజేష్ (32)మిస్ ఫైర్ తో ఎడమ కాలు పాదానికి గాయాలు...ఎంజీఎం లో చికిత్స పొందుతున్న రాజేష్...రాజేష్ స్వస్థలం రంగసాయిపేట్ 3 పిల్లలు...

# శారీ ఫంక్షన్ కు హాజరైన అభిమన్యు రెడ్డి



**రాజాపూర్ ఏప్రిల్ 28** మండల పరిధిలోని కుచ్చర్కల్ గ్రామానికి చెందిన చిన్న వెంకటయ్య గౌడ్ కుతురు ధరణి పుట్టుచీర (శారి ఫంక్షన్) శుభకార్యానికి అభిమన్యు రెడ్డి హాజరైనారు. ఆదివారం ఈ మేరకు రాజాపూర్ మండల కేంద్రంలోని జెకె ఫ్యాలస్ ఫంక్షన్ హాల్ లో జరిగిన కార్యక్రమంలో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమన్య రెడ్డి యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఆడబిడ్డ పెండిల్లకు ఆర్థిక సాయం చేసిన అభిమన్యు రెడ్డి



**రాజాపూర్ ఏప్రిల్ 28** : రాజాపూర్ మండలంలోని బీబీనగర్ గ్రామపంచాయతీ బీబీనగర్ తండాకు చెందిన పాత్లావత్ హరియా నాయక్ కూతురు సుజాత వివాహానికి 10,000 రూపాయల ఆర్థిక సహాయంను బీ ఆర్ ఎస్ పార్టీ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి అందజేశారు. అలాగే పలుగు గుట్ట తాండ గ్రామపంచాయతీకి చెందిన హాతిరాం నాయక్ కూతురు నందిని వివాహానికి మరో 10 వేల రూపాయలను అందజేశారు. నాన్ చెరువు తాండ గ్రామ పంచాయతీలోని యారోనిపల్లి తాండాకు చెందిన మూడవత్ రవి కూతురు మౌనిక వివాహానికి పదివేల రూపాయలను తన యువసేన సభ్యుల ద్వారా అందజేశారు.
ఈ కార్యక్రమంలో బీ ఆర్ ఎస్ పార్టీ యువత విభాగం ప్రధాన కార్యదర్శి విజయ్ రాథోడ్, బీబీనగర్ గ్రామపంచాయతీ రెండవ మాజీ వార్డు మెంబర్ పాండు నాయక్, వి ఓ ఏ రవి రాథోడ్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు రాజు నాయక్, గణేష్ నాయక్, శ్రీను నాయక్, గోపీచంద్ నాయక్, తండవాసులు, భారాస పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ వస్తేనే ఇందిరమ్మ రాజ్యం సాధ్యం

**కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు భుజ్యా నాయక్**



**బాలానగర్ ఏప్రిల్ 28 :** కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వస్తేనే ఇందిరమ్మ రాజ్యం సాధ్యమవుతుందని, బిజెపి, బీఆర్ఎస్ పార్టీలకు ఓటు వేస్తే వృధా అవుతుందని బాలానగర్ మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, సింగిల్ విండో డైరెక్టర్ భుజ్యా నాయక్ పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ పాలమూరు ఎంపీ అభ్యర్థి చెల్లా వంశీచందర్ రెడ్డి హస్తం గుర్తుకే ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ.. మహబూబ్నగర్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి చల్ల వంశి చందర్ రెడ్డి ని భారీ మెజార్టీతో గెలిపించాలని అన్నారు. గ్రామాలు అభివృద్ధి సాధించాలంటే హస్తం గుర్తుకే ఓటు వేయాలని, తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వస్తేనే ఇందిరమ్మ రాజ్యం ప్రగతి సాధ్యం అవుతుందని అన్నారు. ఎంపీ అభ్యర్థి వంశీ చందు రెడ్డిని గెలిపిస్తే పార్లమెంటు సభలో మాట్లాడి మన రాష్ట్రం కోసం నిధులు తీసుకొస్తాడని తెలిపారు. మనసున్న మహారాజు వంశీ చందు రెడ్డి అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

# బిజెపి, బిఆర్ఎస్ కు ఓటు వేస్తే వృధా

**కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి చల్ల వంశీచంద్ రెడ్డి గెలుపు ఖాయం**

**ఇంటింటి ప్రచారంలో చల్ల ఆశ్లేష రెడ్డి**

**కేశంపేట మండల్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మహమ్మద్ ఇబ్రహీం**



**షాద్ నగర్ ఏప్రిల్ 28 :** బిజెపి, బీఆర్ఎస్ పార్టీలకు ఓటు వేస్తే వృధా అవుతుందని,. కాంగ్రెస్ పార్టీ పాలమూరు ఎంపీ అభ్యర్థి చెల్లా వంశీచందర్ రెడ్డి హస్తం గుర్తుకే ఓటు వేసి గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత మహమ్మద్ ఇబ్రహీం కోరారు. షాద్నగర్ నియోజకవర్గం కేశపేట మండల పరిధిలోని ఇంటింటి ప్రచార కార్యక్రమంలో షాద్నగర్ శాసనసభ్యులు వీర్లపల్లి శంకర్ సతీమణి కేశంపేట జడ్పిటిసి విశాల శ్రావణ్ రెడ్డి పాల్గొని ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహబూబ్నగర్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి చల్ల వంశి చందర్ రెడ్డి ని భారీ మెజార్టీతో గెలిపించాలని అన్నారు. గ్రామాలు అభివృద్ధి సాధించాలంటే హస్తం గుర్తుకే ఓటు వేయాలని, తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వస్తేనే ఇందిరమ్మ రాజ్యం ప్రగతి సాధ్యం అవుతుందని అన్నారు. ఎంపీ అభ్యర్థి వంశీ చందు రెడ్డిని గెలిపిస్తే పార్లమెంటు సభలో మాట్లాడి మన రాష్ట్రం కోసం నిధులు తీసుకొస్తాడని తెలిపారు. మనసున్న మహారాజు వంశీ చందు రెడ్డి అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జగదీశ్వర్, మాజీ సర్పంచ్ శ్రీధర్ రెడ్డి, ఎంపిటిసి సురేష్ రెడ్డి, పల్లె ఆనంద్ కుమార్, శశివర్ధన్ రెడ్డి, మల్లేష్, యూత్ కాంగ్రెస్ భాస్కర్, నర్సింలు, గిరి యాదవ్, కర్ణాకర్, సురేష్ రెడ్డి, భాస్కర్, ఆమేర్, రూపుల నాయక్, శ్రీకాంత్ రెడ్డి, పవన్ కుమార్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, రమణారెడ్డి, రాజు, గణేష్, రాజు నాయక్, శంకర్ నాయక్, పాండు నాయక్, శంకర్, మహేష్, శివ, రాఘవేందర్, బాలకృష్ణారెడ్డి, ప్రశాంత్ రెడ్డి, నాగేష్, రాఘవేందర్, కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు అనసూయ అఖిల్, సల్మాన్, మాజహర్ తదితరులు పాల్గొన్నారు.

# చేవెళ్లలో రంజిత్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపిస్తాం... పో రెడ్డి పద్మ భాస్కర్ రెడ్డి.



**మహేశ్వరం నియోజకవర్గం ఏప్రిల్ 28** మహేశ్వరం నియోజకవర్గం మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 17వ వార్డు కార్పొరేటర్ పోరెడ్డీ పద్మ భాస్కర్ రెడ్డి.... చేవెళ్ల పార్లమెంట్ ఎన్నికల భాగంగా ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.... చేవెళ్ల పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా రంజిత్ రెడ్డిని ప్రకటించడం చాలా సంతోషకరమని, భారీ మెజార్టీ తో గెలవాలని ఆదివారం మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని 17 మరియు 41వ వార్డు కి సంబంధించి వివిధ కాలనీలు, మరియు జిల్లెలగూడ ఓల్డ్ విలేజ్ లో ప్రచారం నిర్వహిస్తూ, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళలకు పెద్ద పీట వేశారని, బలుగు బలహీన వర్గాలకు మంచి పథకాలతో పాటు చేయూతను ఇస్తూ, మహాలక్ష్మి, యువవికాసం ప్రవేశ పెట్టినందుకు జనాలలో మంచి స్పందన వస్తుందని, ఈ పథకాలను ప్రజలుకు తెలుపుతూ రంజిత్ రెడ్డిని భారీ మెజార్టీ తో గెలిపించడం కోసం ఆదివారం కార్యకర్తలతో ఇంటింటి ప్రచారం నిర్వహించామని, రాష్ట్రంలోనే కాక దేశంలో కూడా కాంగ్రెస్ పార్టీ రావాలని ప్రజలు కోరుకుంటున్నారని, పార్లమెంట్ ఎన్నికల తర్వాత దేశంలో కాంగ్రెస్ ప్రభుత్వం వస్తుందని, రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అవుతున్నారని మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జ్ కిచ్చనగారి లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో భారీ మెజార్టీ తో రంజిత్ రెడ్డిని గెలిపించి సీఎం రేవంత్ రెడ్డికి బహుమతిగా ఇస్తామని పోరెడ్డీ పద్మ భాస్కర్ రెడ్డి తెలిపారు.
ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# గృహప్రవేశంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి



**బాలానగర్ ఏప్రిల్ 28** : బాలనగర్ మండల పరిధిలోని బోడజానంపేట గ్రామంలో రిటైర్డ్ ఎమ్మార్వో యాదయ్య, చంద్రకాంత్ నిర్వహించిన గృహప్రవేశం కార్యక్రమానికి జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే డాక్టర్ లక్ష్మారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించి చంద్రకాంత్ కుటుంబ సభ్యులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రభాకర్ రెడ్డి, బాలయ్య, సుప్ప ప్రకాష్, మాజీ సర్పంచ్ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపిలో చేరిన శ్రీ శ్రీ విష్వబ్రహణ సంగం రాష్ట్ర అధ్యక్షులు నారోజు కుమారస్వామి

**భువగిరిలో బూర నర్సయ్య గౌడ్ ని అత్యధిక మెజారిటీతో గెలిపిద్దాం.**



**మహేశ్వరం నియోజకవర్గం ఏప్రిల్ 28** మర్రిగూడ మండలం ఎరుగండ్లపల్లి గ్రామానికి చెందిన టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు శ్రీ శ్రీ విష్వబ్రహణ సంగం రాష్ట్ర అధ్యక్షులు నారోజు కుమారస్వామి కల్వకుర్తి నియోజకవర్గం ఇంచార్జ్ తల్లోజు ఆచారి ఆధ్వర్యంలో ఆదివారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఈటెల రాజేందర్ సమక్షంలో బిజెపిలో చేరారు. టిఆర్ఎస్ నియోజకవర్గ ఇన్చార్జ్ మరియు కొంతమంది అవలంబిస్తున్న రాజకీయ విధానాలు నచ్చక అదే సందర్భంలో మోడీ దేశంలో సుస్థిరంగా పేద ప్రజల అభ్యున్నతి కోసం హిందూ సమాజం కోసం పనిచేస్తూ దేశాన్ని ముందుకు తీసుకెళ్తున్న సందర్భంగా.. ఆ విధానాలు నచ్చి బిజెపి పార్టీలో ధర్మం కోసం దేశం కోసం చేరడం జరిగిందని ఈ సందర్భంగా నారొజు కుమార స్వామి తెలిపారు. దేశానికి మోడీ అవసరం ఎంతో ఉంది అని అలాగే భువగిరి పార్లమెంట్ బీజేపీ అబ్యర్థి బూర నర్సయ్య గౌడ్ ని అత్యధిక మెజారిటీ తో గెలిపించాలి అని ఆయన కోరారు. ఈసందర్భంగా ఆయన వెంట 50 మంది టిఆర్ఎస్ కార్యకర్తలు బిజెపిలో చేరారు.

# ప్రచారం జోరు...ఇంటింటా ప్రచారం హెూరు

**ఎటపాక: ఏప్రిల్ 27** మండల పరిధిలోని నెల్లిపాక గ్రామంలో రంపచోడవరం నియోజకవర్గం ఉమ్మడి ఎంఎల్ఏ అభ్యర్థి మిరియాల శిరీష దేవి అరకు పార్లమెంట్ అభ్యర్థి కోత్తపల్లి గీత విజయాన్ని ఆకాంక్షిస్తూ గ్రామ కమిటి అధ్యక్షుడు ఏలూరి వెంకన్న ఆద్వర్యం లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని ప్రతి గ్రామంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు అని అన్నారు. అలాగే ప్రధానంగా రహదారులు ,త్రాగునీరు వంటి సమస్యలు పరిష్కరించారు అని అన్నారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించడం జరిగిందని, ఎస్సీ కార్పొరేషన్ ఎస్టీ కార్పొరేషన్ రుణాలు ఇవ్వడం జరిగిందని బీసీలకు వృత్తి పనిముట్లు ఇవ్వడం జరిగిందని అన్నారు. వ్యవసాయ పనిముట్లు సబ్సిడీలో ఇచ్చారని అభివృద్ధి అనేది వైసిపి ప్రభుత్వంలో ఏమాత్రం లేకుండా పోయిందని అన్నారు. వైసిపి ప్రభుత్వంలో ఇసుక మట్టి యదేచ్ఛగా అక్రమంగా రవాణా జరుగుతుందని ఈ అవినీతి ప్రభుత్వాన్ని గద్దె దింపి మన తెలుగుదేశం పార్టీ అధికారంలో



తీసుకొస్తే అభివృద్ధి తో పాటు సంక్షేమ పథకాలు వస్తాయి అని అన్నారు. అలాగే బాబు సూపర్ హిట్ కార్యక్రమాలు ఇంటింటా వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కోర్స. భద్రమ్మ, తెలుగు యువత నాయకులు నలజాల శ్రీకాంత్ గ్రామ కమిటీ జనసేన అధ్యక్షుడు మంద సుబ్రమణ్యం , రెడ్డి రామకృష్ణ, వీర్ల శ్రీకాంత్, యర్రా ఉమా మహేశ్వర రావు రాజశేఖర్ ,రాయల ఈశ్వరరావు. గొడ్ల శ్రీను నందమూరి సేవా సమితి సభ్యులు చింతా నరసింహారావు నూకల దివ్య గొర్రుముచు. రాము, ఆశాభి తదితరులు పాల్గొన్నారు.

# పనిచేసే కాంగ్రెస్ ను ఆదరించండి..

## ఎంపీ ఎన్నికల్లో గెలిపించండి

**ఎన్నికల ప్రచారంలో ఎంపీ అభ్యర్థి వంశీచందర్ రెడ్డి, ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి పిలుపు**



**బాలానగర్ ఏప్రిల్ 28 :** ప్రజలు అభివృద్ధి కోసం పని చేసే కాంగ్రెస్ పార్టీని ఎంపీ ఎన్నికల్లో ఆదరించి గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి వంశీచందర్ రెడ్డి, జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డిలు పిలుపునిచ్చారు. ఆదివారం ఈ మేరకు బాలనగర్ మండల పరిధిలోని మోతీ గనాపూర్, గంగాధర పల్లి, మేడిగడ్డ తాండ, సూరారం, ఉదిత్యాల, గుండేడు తదితర గ్రామాలలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఒకవేళ బిజెపికి ఓటు వేస్తే ఎస్సీ, ఎస్టీ బీసీల రిజర్వేషన్లు తొలగిస్తారని, ప్రజల్లో అప్రమత్తంగా ఉండి చేతి గుర్తుకు ఓటెయ్యాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీతోనే ప్రజలకు అన్ని విధాలుగా న్యాయం జరుగుతుందన్నారు. తండాలలో గ్రామాలలో సిసి రోడ్డు అభివృద్ధి పనులు గాని మంచినీటి సమస్య గాని పరిష్కారం చేయడానికి ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డితో కలిసి యుద్ధ ప్రాతిపదికన అభివృద్ధి పనులు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# దేశ భవిష్యత్తు కోసం భాజపాకు ఓటు వేయండి

**బిజెపి పార్లమెంట్ అభ్యర్థి డీకే అరుణ**



**బాలానగర్ ఏప్రిల్ 28** : దేశ భవిష్యత్తు కోసం, అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిన దేశాలతో పోటీపడేందుకు భారతీయ జనతా పార్టీకి ఓటు వేసి తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని బిజెపి పాలమూరు పార్లమెంటు అభ్యర్థిని డీకే అరుణ పిలుపునిచ్చారు. ఆదివారం ఈ మేరకు బాలానగర్ మండల పరిధిలోని పెద్దరేవల్లి, బాలానగర్, మోతిఘన పూర్, సూరారం తదితర గ్రామాలలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఒక ఆడబిడ్డని అని కూడా చూడకుండా కాంగ్రెస్ పార్టీ నాయకులు తనపై అభండాలు మోపుతూ ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నారని ఆవేదన చెందారు. గ్రామాలలో చేసిన ప్రతి అభివృద్ధి పథకంలో కేంద్ర ప్రభుత్వం వాటా ఉందని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక కరువు వచ్చిందని, రైతు రుణమాఫీ, గృహలక్ష్మి, నాలుగు వేల రూపాయల పెన్షన్ ఇంతవరకు అమలు చేయలేదని, మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణం వలన ఆడవాళ్లకు ఆడవాళ్ళకి గొడవలు పెట్టారని ఈ సందర్భంగా ఆమె అన్నారు. కరోనా సమయంలో దేశ ప్రజలందరికీ ఉచిత టీకాలు, కరోనా నుంచి ఇప్పటివరకు ఉచిత రేషన్ బియ్యం కేంద్ర ప్రభుత్వం పంపిణీ చేసిందన్నారు. కేంద్రంలో 400 పైగా పార్లమెంటు స్థానాలను కైవసం చేసుకుని కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని ఆమె ధీమా వ్యక్తం చేశారు. బిజెపికి ఓటు వేసి తనను అత్యధిక మెజార్టీతో గెలిపిస్తే, కేంద్రం నుంచి జిల్లా అభివృద్ధికి కావలసిన నిధుల్ని ఢిల్లీలో కొట్లాడి తీసుకొస్తానని ఈ సందర్భంగా ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు బాలా త్రిపుర సుందరి, శ్రీనివాస్ రెడ్డి, పులమోని నరసింహులు, సాటి శ్రీనివాస్ యాదవ్, శ్రీశైలం, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# మీట్ అండ్ గ్రీట్ కార్యక్రమంలో పాల్గొన్న వడ్డేపల్లి రాజేశ్వర్ రావు





**కూకట్ పల్లి ఏప్రిల్ 28,** కే.పీ.హెచ్.బీ డివిజన్ లో గల ఇందు ఫార్చ్యూన్ ఫీల్డ్ విల్లాస్ లో ఏర్పాటు చేసిన మీట్ అండ్ గ్రీట్ కార్యక్ర మంలో మల్కాజిగిరి బీజేపీ ఎంపీ అభ్యర్థి శ్రీ ఈటల రాజేందర్ తో కలిసి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీ వడ్డేపల్లి రాజేశ్వర్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు విల్లాస్ సభ్యులతో ముచ్చటించారు. వారిని బీజేపీకి మద్దతు తెలుపాలని కోరగా, వారు సానుకూలంగా స్పందించారు. అనంతరం వారు మాట్లాడుతూ%ా% గత 10 సంవత్సరాలుగా కేంద్ర ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలకు ప్రజలు బీజేపీ ప్రభుత్వానికే మద్దతు తెలుపుతున్నారని అన్నారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రజలను మోసం చేస్తుందని అన్నారు. అనంతరం విల్లాస్ సభ్యులతో కలిసి అల్పాహారం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి నియోజకవర్గ ఇంచార్జ్ మాధవరం కాంతారావు, కంటెస్టెడ్ కార్పొరేటర్ ప్రీతం రెడ్డి, ఇందు ఫార్చ్యూన్ విల్లాస్ అధ్యక్షులు ప్రదీప్ రెడ్డి, మాజీ అధ్యక్షులు రమణ గుప్తా, శ్యామ్ సుందర్ రావు, సుబ్బారావు, దామోదర్ రెడ్డి, ప్రీతం రెడ్డి, డాక్టర్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వర్ రావు



**కూకట్ పల్లి ఏప్రిల్ 28,** బాలాజీనగర్ డివిజన్ లోని కాలనీల్లో నిర్వహించిన ఘర్ ఘర్ పే బీజేపీ కార్యక్రమంలో కూకట్ పల్లి నియోజకవర్గ ఇంచార్జ్ మాధవరం కాంతారావు తో కలిసి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీ వడ్డేపల్లి రాజేశ్వర్ రావు ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్థానికులను భారతీయ జనతా పార్టీని ఆదరించాలని, అవినీతి మచ్చలేని మనిషి ఈటల రాజేందర్ కి ఓటు వేసి గెలిపించాలని కోరారు. కమలం గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీ అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బాలాజీనగర్ డివిజన్ బీజేపీ అధ్యక్షులు వినోద్, వివిధ శక్తి కేంద్ర ఇంచార్జీలు, బూత్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయండి,మీకు అండగా మేము ఉంటాం

**డాక్టర్.జి.రంజిత్ రెడ్డి గారు,చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి..**



**శేరిలింగంపల్లి ఏప్రిల్ 28** మాదాపూర్ డివిజన్ పరిధిలోని సుబాష్ చంద్ర బోస్ నగర్ నందు నాయకులు ఇమ్రాన్ చౌదరి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో చేవెళ్ల పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్.జి.రంజిత్ రెడ్డి,శేరిలింగంపల్లి నియోజకవర్గం



కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వి.జగదీశ్వర్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలకు కోరారు,తెలంగాణ రాష్ట్రం మన సీఎం శ్రీ.ఏ.రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో అభివృదే ప్రధాన ఎజెండాగా ముందుకు సాగుతున్నారని,చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థిని గెలిపిస్తే నియోజకవర్గన్ని మరింత అభివృద్ధి చేసుకునే అవకాశం ఉందని,మీకు అండగా మేము ఎల్లపుడు ఉంటామని ప్రజలను కోరారు. ఈ సందర్భంగా డివిజన్ నాయకులు,అధ్యక్షులు,యువకులు,మహిళలతో కలిసి కాంగ్రెస్ పార్టీకి సంపూర్ణ మద్దతు తెలపాలని ప్రజలకు కోరారు.

# శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త సానికుడిలాగా పని చేయాలి





**శేరిలింగంపల్లి ఏప్రిల్ 28,** శేరిలింగంపల్లి నియోజకవర్గం అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని,ప్రతి కార్యకర్త ఒక్క సానికుడిలాగా పని చేసి కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ పిలుపునిచ్చారు. శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని మాదాపూర్ డివిజన్ సుబాష్ చంద్ర బోస్ నగర్ నుంచి నాయకులు ఇస్మాయిల్ ఆధ్వర్యంలో శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వి.జగదీశ్వర్ గౌడ్ కాంగ్రెస్ పార్టీలో చేరిన స్థానిక నాయకులకు,ప్రజలకు కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు

# ప్రభుత్వం తరపున అన్ని రకాలుగా కాలనీలలో ఉన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

**చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు,కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్.జి.రంజిత్ రెడ్డి**





**శేరిలింగంపల్లి ఏప్రిల్ 28,** ఆదివారం ఉదయం చందనగర్ డివిజన్ పరిధిలోని అపర్ణ గేటెడ్ కమ్యూనిటీలో అనేక కాలనీ అసోసియేషన్ సభ్యులతో అల్పాహారం కార్యక్రమంలో చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు,కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్.జి.రంజిత్ రెడ్డి ,శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వి.జగదీశ్వర్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హస్తం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని,ప్రభుత్వం తరపున అన్ని విధాలా కాలనీలలో ఉన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు,పదేళ్ల బీజేపీ పాలనలో దేశంలో అభివృద్ధి మాటే లేకుండా పోయిందన్నారు. సంక్షేమ పథకాలు కనుమరుగయ్యాయన్నారు.కార్పొరేట్ శక్తుల కోసమే బీజేపీ ప్రభుత్వం పని చేస్తుందన్నారు.పేద,మధ్య తరగతి ప్రజల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో కాలనీ అసోసియేషన్ సభ్యులు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జల సంరక్షణ కోసం ఎన్జీఓ లకు శిక్షణ కార్యక్రమాలు

**జలమండలి సహాయ సంచాలకులు జాల సత్యనారాయణ**





**హయత్ నగర్, ఏప్రిల్28,**
జల సంరక్షణ కోసం స్వచ్ఛంధ సంస్థల ప్రతినిధులకు ఒక్కరోజు శిక్షణ శిబిరాన్ని కుంట్లూర్ లోని గాంధీయన్ కళాశాలలో జలమండలి ఇంకుడు గుంతల ప్రత్యేక అధికారి భూగర్భ జల విభాగం సహాయ సంచాలకులు నిర్వహించడం జరిగింది.
జల సంరక్షణలో భాగంగా జలమండలి నిర్వహిస్తున్న కార్యక్రమాలలో భాగంగా బహుళ అంతస్తు లలో నీటి వినియోగం వసతులు ఇంకుడు గుంతల నిర్మాణం, వాటి నిర్వహణ పద్ధతుల గురించి అధ్యయనం చేయడం కోసం 18 ఎన్జీవోస్ బృందాలను ఏర్పాటు చేసి నీటి ట్యాంకర్లను ఎక్కువగా వినియోగిస్తున్న ఇండ్లకు వెళ్లి బోర్ వెల్స్ ప్రజెంట్ స్టేటస్ డెప్త్ వాటి పనితీరు అదేవిధంగా ఇంకుడు గుంతలు నిర్వహణ గురించి వివరాలు సేకరిస్తూ ఇంకుడు గుంతల యొక్క ప్రాముఖ్యత మరియు వాటి మెయింటెనెన్స్ విధానాల గురించి స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు అవగాహన కల్పించడం జరుగుతుంది. అందులో భాగంగా గాంధీ జ్ఞాన్ ప్రతిష్ఠాన్, గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ, వినోబా డెవలప్మెంట్ సొసైటీ, మమత ఎడ్యుకేషనల్ సొసైటీ, సేవ్ ఎర్త్ ఫౌండేషన్ లు ఈ అధ్యయన కార్యక్రమంలో జలమండలి ఆదేశాలతో పనిచేయడం జరుగుతుంది. అందులో భాగంగా ఆయా సంస్థల వాలంటీర్లకు ఒక్కరోజు శిక్షణ శిబిరాన్ని కుంట్లూరులోని గాంధియన్ బీఈడీ కళాశాల లో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి జలమండలి సహాయ సంచాలకులు భూగర్భ జలవిభాగం ఇంకుడు గుంతల ప్రత్యేక అధికారి జాల సత్యనారాయణ విచ్చేసి స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులకు వాలంటీర్లకు శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఇంకుడు గుంతల పై అవగాహన కల్పిస్తూ రూఫ్ టాప్ పై నుండి వచ్చే వర్షపు నీటిని కొంతమంది ఎన్జీఓ లు ట్యాంకు నిండిన మిగిలిన వర్షపు నీటిని నడుస్తున్న బోరు లోనికి నేరుగా పని చేస్తున్న బోర్ వెల్స్ లోకి పంపవచ్చు అని చెప్తున్నారు అలా చేస్తే అది సరైన పద్ధతి కాదు ప్రస్తుతము నడువవచ్చు కానీ కొంత కాలం తర్వాత ఆ బోర్ వెల్స్ కూరుకు పోయే అవకాశం ఉంటుంది. కావున నడుస్తున్న బోర్ వెల్స్ కి నీటిని మళ్ళించక పోవడమే శ్రేయస్కరం అన్నారు. ఒక వేళ నడిచి పూర్తిగా ఎండిపోయిన బోరుంటే ఇంకుడు గుంత గా మార్చు కోవచ్చు వాటిలోకి వాన నీటిని పంపవచ్చు అని తెలియజేశారు. చవుడు, రేగడి నేలలు ఉన్నట్లయితే 200ఫీట్లు ఇంజక్షన్ బోర్ వెల్ వేసుకుని ఇంకుడు గుంత నిర్మించు కావాలన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ గాంధీ జ్ఞాన్ ప్రతిష్ట సంస్థల చైర్మన్ డాక్టర్ గున్న రాజేందర్ రెడ్డి వైస్ చైర్మన్ డాక్టర్ యానాల ప్రభాకర్ రెడ్డి విచ్చేసి శిక్షణ శిబిరంలో వాలంటీర్లకు భోజన సదుపాయాన్ని సమకూర్చడం జరిగింది. ఈ కార్యక్రమంలో హైకోర్టు అడ్వకేట్ సామాజికవేత్త కడియం రమేష్, తిరుపతి, గాంధీ జ్ఞాన్ ప్రతిష్టాన్ సిఈఓ డాక్టర్ యానాల ప్రభాకర్ రెడ్డి, సేవ్ ఎర్త్ ఫౌండేషన్ సిఈఓ డాక్టర్ టి సురేందర్, గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ సీఈఓ చైతన్య రెడ్డి, మమత ఎడ్యుకేషనల్ సొసైటీ సీఈవో కే సుభాష్ చంద్ర, వినోబా డెవలప్మెంట్ సొసైటీ సీఈవో వై శివకుమార్ రెడ్డి, కే రఘురాం, బి గణేష్, పి అక్షయ్ కుమార్, సాయికుమార్, తేజ, హిందుస్థాన్, హర్దీప్ రెడ్డి, రాకేష్, విజయ్, నవీన్, సురేష్ తదితరులు పాల్గొన్నారు

## కాసాని జ్ఞానేశ్వర్ గెలుపు మద్దతు కై
# ఇంటిటి ప్రచారం చేసిన ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ

**చేవెళ్ల గడ్డపై మూడో సారి హ్యాట్రిక్ గా బిఆర్ఎస్ జెండా ఎగురవేస్తాం.**
**రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి శ్రీ కాసాని జ్ఞానేశ్వర్ గారి గెలుపే లక్ష్యంగా పనిచేద్దాం.**
**ఎమ్మెల్యే శ్రీ అరెకపూడి గాంధీ**
**కారు గుర్తుకే ఓటేద్దాం బీఆర్ఎస్ పార్టీ నే గెలిపిద్దాం**
**చేవెళ్ల లో భారీ మెజారిటీతో గెలిచి గులాబీ జెండా ఎగురవేస్తాం**





**శేరిలింగంపల్లి ఏప్రిల్ 28,** రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి శ్రీ కాసాని జ్ఞానేశ్వర్ గెలుపు మద్దతుకై ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండ, జన్మభూమి కాలనీ, శివమ్మ కాలనీ మరియు పలు కాలనీలలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలతో కలిసి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ ఇంటిటి ప్రచారం చేసారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ చేవెళ్ల పార్లమెంట్ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి శ్రీ కాసాని జ్ఞానేశ్వర్ గెలుపే లక్ష్యంగా పనిచేస్తామని, కాసాని ని అఖండ మెజారిటీతో గెలిపించి కేసీఆర్ కి కానుకగా ఇద్దాం అని ఎమ్మెల్యే గాంధీ ప్రకటించారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుండి చేవెళ్ల పార్లమెంట్ స్థానంలో బిఆర్ఎస్ పార్టీ గెలుస్తూ వస్తుందని,ఈ సారి కూడా పార్టీ అభ్యర్థిని గెలిపించి కేసీఆర్ గారికి కానుకగా ఇస్తామన్నారు.పార్టీ రెండు సార్లు అవకాశం ఇచ్చిన ఇద్దరు నేతలు ఇప్పుడు ఇతర పార్టీల నుండి పోటీ చేస్తున్నారని ఆ ఇద్దరిని ఓడించటానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లోనే ప్రజల నుండి వ్యతిరేకత ఎదుర్కొంటుందని,కేసీఆర్ ని ప్రజలు ఇప్పుడు గుర్తు చేసుకుంటున్నారని ఎమ్మెల్యే గాంధీ పేర్కొన్నారు.
కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తామన్న ఆరు గ్యారెంటీలను ఏ ఒక్క గ్యారెంటీ అమలు చేయలేదని ప్రజలకు వివరిస్తూ, మోసం చేసే కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయొద్దని, ఎల్లప్పుడూ ప్రజలకు అండగా ఉంటూ, కాపాడుకుంటూ వచ్చిన పార్టీ మన బీఆర్ఎస్ పార్టీ అని ఎమ్మెల్యే గాంధీ తెలియచేశారు చేశారు..
బిజెపి ప్రభుత్వం అధికారంలోకి రాగానే నిత్యవసర సరుకులు, గ్యాస్ ధరలను పెంచి సామాన్యుల బ్రతుకులపై గుది బండగా మారిందని, మత రాజకీయాలు చేసి ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టడం తప్పా ఈ రాష్ట్రానికి చేసింది ఏమీ లేదు అని ఎమ్మెల్యే గాంధీ అన్నారు.



రాబోయే పార్లమెంట్ ఎన్నికలో బీఆర్ఎస్ పార్టీ విజయమే లక్ష్యంగా ముందుకు వెళుతున్నాం అని, గౌరవ తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో రాష్ట్రంలోని పేదలకు అందిన ప్రభుత్వ సంక్షేమ పథకాలే బీఆర్ఎస్ పార్టీ కి శ్రీరామ రక్ష అని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు. బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో చేసిన అభివృద్ధి ,సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి ఓట్లు అడుగుతున్నట్లు ఎమ్మెల్యే గాంధీ గాంధీ తెలిపారు. కాసాని జ్ఞానేశ్వర్ అత్యధిక భారీ మెజారిటీతో విజయం సాధించడం ఖాయం అని ఈ విజయం ను తెలంగాణ తొలి ముఖ్యమంత్రి వర్యులు కేసీఆర్ కి కానుకగా ఇస్తామని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు.

రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ గెలుపే లక్ష్యంగా ముందుకు వెళ్దాం అని, అందరిని సమన్వయం చేసుకుంటూ ప్రజలలోకి వెళ్లాలని, ప్రతి గడప గడప కి వెళ్లి తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ గారు చేసిన అభివృద్ధి ని వివరిస్తూ ఓట్లు అడుగుదాం అని ఎమ్మెల్యే తెలియచేసారు. కేసీఆర్ బీసీ సామాజిక వర్గానికి పెద్ద పీట వేశారు అని , బీసీ అభ్యర్థి శ్రీ కాసాని జ్ఞానేశ్వర్ నిలబెట్టడం జరిగినది అని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు. అందరూ కలిసి కట్టుగా పనిచేసి ,సమిష్టి కృషి తో పని చేద్దాం అని , అఖండ మెజారిటీ తో కాసాని ని గెలిపిద్దాం అని ఎమ్మెల్యే గాంధీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు, మాజీ కౌన్సిలర్లు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వార్డ్ మెంబర్లు, ఏరియా కమిటీ మెంబర్లు, బస్తి కమిటీ మెంబర్లు, ఉద్యమకారులు, బీఆర్ఎస్ పార్టీ అనుబంధ సంఘాల ప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ శ్రేయోభిలాషులు, బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, మహిళలు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు.

# కూకట్పల్లిలో కాంగ్రెస్ పార్టీ ప్రచారం





**కూకట్ పల్లి ఏప్రిల్ 28,** పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో కూకట్పల్లిలో కాంగ్రెస్ పార్టీ ప్రచారం హోరెత్తింది మల్కాజ్గిరి పార్లమెంటు అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డి, కూకట్పల్లి కాంగ్రెస్ ఇంచార్జ్ బండి రమేష్, మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు హరి వర్ధన్ రెడ్డి కూకట్ పల్లి కోఆర్డినేటర్ వినయ్ రెడ్డి తదితర నాయకులు ముందుండి ప్రచారాన్ని నిర్వహించారు. పాదయాత్రలు ఇంటింటి ప్రచారం కరపత్రాలు పంపిణీ వాహన ర్యాలీలతో ఆదివారం కూకట్పల్లి నియోజకవర్గ%శీ% మొత్తం కలిసి తిరిగారు పార్టీలో చేరికలతో పాటు ఎన్నికల కార్యాలయాలను ప్రారంభించడం వ్యక్తిగతంగా ఓటర్లను అభ్యర్థించడం చేశారు ఈ సందర్భంగా సునీత మాట్లాడుతూ లక్ష ఓట్ల మెజార్టీతో తాను గెలవనున్నట్లు ప్రకటించారు బిఆర్ఎస్ బిజెపి తోడుదొంగలని విమర్శించారు ఆ రెండు పార్టీలు వ్యవహరిస్తున్న తీరుపై ఆమె మండిపడ్డారు ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా కూకట్పల్లిలో కార్యాలయాన్ని స్థానిక నాయకులతో కలిసి ఆమె ప్రారంభించారు తనను గెలిపిస్తే 24 గంటలు ప్రజలకు అందుబాటులో ఉంటానన్నారు రెయిన్బో విస్టాలో ఓటర్ల తో కలిసి బ్రేక్ఫాస్ట్ చేశారు వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు కూకట్ పల్లి ఇంచార్జ్ బండి రమేష్ మాట్లాడుతూ రాష్ట్రంలోనూ కేంద్రంలోనూ ఒకే పార్టీ ఉండడం ద్వారా అభివృద్ధికి అధిక నిరుద్యోగులు కేటాయింప చేసుకోవచ్చన్నారు పార్లమెంట్ ఎన్నికల అనంతరం అన్ని స్థానిక సమస్యలను పరిష్కరిస్తామన్నారు. మియాపూర్ లోని కల్వరి టెంపుల్ లో మూసాపేట్ లోని మరో చర్చిని సందర్శించి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు కార్యక్రమంలో డిసిసి అధ్యక్షుడు హరి వర్ధన్ రెడ్డి, టిపిసిసి కార్యదర్శి సత్యం శ్రీరంగం ,నాగిరెడ్డి తూము వేణు, గొట్టిముక్కుల దేశాలు, గొట్టుముక్కల వెంకటేశ్వరరావు, భీమ్ రావు, సేరి సతీష్ రెడ్డి , పుష్ప రెడ్డి , ప్రవీణ్ , కృష్ణ రాజ్ పుత్ , రేష్మ, కృష్ణవేణి, గోవింద్, లక్ష్మణ్ పలువురు ముఖ్య నాయకులు, కార్యకర్తలు ,మహిళ నాయకురాలు, పాల్గొన్నారు.

# బీజేపీ, బీఆర్ఎస్ కుట్రలను తిప్పికొట్టండి




**-రెండు పార్టీలు ఒక్కటై ప్రజలను వంచిస్తున్నారు**
**-కాంగ్రెస్ వస్తే కులగణన చేస్తాం**
**-సెటిలర్ పేదలకు ఇందిరమ్మ ఇళ్లు**
**-మల్కాజిగిరి కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి సునీతా మహేంధర్ రెడ్డి**
**-కూకట్పల్లి 121 డివిజన్లలో భారీ రోడ్డు షో, పార్టీ కార్యాలయం ప్రారంభం**

**కూకట్ పల్లి ఏప్రిల్ 28,** బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు ఎన్నికల సమయంలో తెరవెనుక లోపాయకారి ఒప్పందం చేసుకొని ప్రజలను వంచిస్తున్నాయని మల్కాజిగిరి కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి పట్నం సునీతా మహేంధర్ రెడ్డి మండిపడ్డారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం కూకట్పల్లి 121 డివిజన్ లో భారీ రోడ్డుషో నిర్వహించి అనంతరం పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..మల్కాజిగిరిలో కాంగ్రెస్ పార్టీ గెలుస్తుందని తెలిసి బీజేపీ అభ్యర్థి ఈటెల, బీఆర్ఎస్ ఎమ్మెల్యే మల్లారెడ్డి ఒక్కటై కుట్రలు పన్నుతున్నారని అన్నారు. ప్రతీ ఎన్నికల సమయంలో బయటకు తిట్టుకుంటూ లోపల మాత్రం కలిసి ఉంటారని అన్నారు. ఈ రెండు పార్టీలకు ఎన్నికల్లో మల్కాజిగిరి ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని విజ్ఞప్తి చేశారు.

తనను గెలిపిస్తే రాష్ట్ర ప్రభుత్వ ఆరు గ్యారెంటీలతో పాటు ఇండియా కూటమితో ఏర్పడే కేంద్ర ప్రభుత్వం నుంచి పాంచ్ న్యాయ్ పథకాలను ప్రజలకు అందిస్తామని అన్నారు. అలాగే సీఎం రేవంత్ రెడ్డి సహకారంతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుంచి భారీగా నిధులు తీసుకువచ్చి మల్కాజిగిరి ని అభివృద్ధి చేస్తానని మాట ఇచ్చారు. ఇందుకోసం కార్యకర్తలు, నాయకులు కష్టపడి పనిచేయాలని కోరారు. అంతకు ముందు రెయిన్ బో విస్టాలో ఓటర్లతో బ్రేక్ ఫాస్ట్ చేసి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రంలో డీసీసీ అధ్యక్షుడు హరివర్ధన్ రెడ్డి, కూకట్పల్లి కాంగ్రెస్ ఇంచార్జీ బండి రమేష్ , వినయ్ రెడ్డి, గొట్టిముక్కుల దేశాలు, భీమ్రావు, తూము వేణు, నాగిరెడ్డి, గొట్టిముక్కుల వెంకట్, మేకల రమేష్, సత్యం శ్రీరంగం, గోవింద్ గౌడ్, వినయ్ రెడ్డి, శేరి సతీష్ రెడ్డి, కృష్ణవేణి వెంకటరావు, పుష్ప రెడ్డి, మైఖేల్, కృష్ణంరాజు, అరవింద్ రెడ్డి, మోయిజ్, రఘు, అక్బర్ లక్ష్మణ్, భాష, నాగిరెడ్డి వేణు తదితరులు పాల్గొన్నారు.

## అతి చిన్న వయసులోపార్లమెంట్ లో అడుగుపెట్టపోతున్న కావ్య అక్క గారు : ఆలోజీ

**రాహుల్ గాంధీ నీ ప్రధానిగా చూడాలన్నదే కాంగ్రెస్ లక్ష్యం: ఆలోజీ నాయక్**
**వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి కడియం కావ్య అక్క గారి గెలుపు ఖాయం**






**వరంగల్ :** మోడీ పదేళ్ళలో కులాల కోట్లాటలు తెచ్చాడే తప్ప అభివృద్ధి చేయలేదని, దేవుళ్ల పేరుతో బీజేపి రాజకీయాలు చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారుని, దీన్ని ప్రజలు గమనించి బీజేపికి తగినబుద్ధి చెప్పా లని,500 ఉన్న గ్యాస్ సిలిండర్ను 12వందలు చేసిన ఘనత మోడీ సర్కార్ కి దక్కిందని అన్నారు. దేశంతో పాటు రాష్ట్రాలు అభివృద్ధి కోసం రాహుల్ గాంధీ అద్భుతమదైన మేనిఫెస్టో తయారు చేశారని, రాహుల్ గాంధీ ప్రధాన మంత్రి అయితేనే అందరి కష్టాలు తీరుతాయిని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపడే తున్న పలు అభివృద్ధి కార్యక్రమాలను మండలాల్లో, గ్రామాల్లో విస్తృతంగా ప్రతి కార్యకర్త ప్రచారం చేయాలని, బూత్ స్థాయి కార్యకర్తలు పార్టీకి పునాది. నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో, సహనంతో పని చేసి కాంగ్రెస్ పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కడియం కావ్య యువ సేన వ్యవస్థాపక అధ్యక్షుడు ఆలోజీ అన్నారు. ఆలోజీ మాట్లాడుతూ రాహుల్ గాంధీని ప్రధానిగా చూడాలన్నదే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి కడియం కావ్య అక్క గారి ఇండియాలోనే భారీ మెజారిటీతో గెలిపించుకుని తెలంగాణ ఇచ్చిన సోనియమ్మ గారికి బహుమతిగా ఇవ్వాలని రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అయితేనే దేశం ప్రగతి పథంలో నడుస్తుందని అందుకోసం రాష్ట్రంలో రానున్న పార్లమెంటరీ స్థానంలో కాంగ్రెస్ జెండా ఎగురవేయాలని, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీ పథకాలలో నాలుగు పథకాలు పకడ్బందీగా అమలు చేస్తున్నాను న్నారు.రాష్ట్రంలో 80శాతం మంది మహిళలు ఉచితంగా మహిళ బస్సు పథ కాన్ని వినియోగించుకున్నట్లు, కుల మత విభేదాలు లేకుండా నాయకత్వం ఉన్న పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అలోజి నాయక్ పేర్కొన్నాడు

## బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే కొంపల్లి మున్సిపాలిటీ ఎంతో అభివృద్ధి చెందింది : చైర్మన్ సన్న శ్రీశైలం యాదవ్






**కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 28,** మల్కాజ్గిరి పార్లమెంట్ ఎన్నికలను పురస్కరించుకొని బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి కి మద్దతుగా ఎమ్మెల్యే కేపీ.వివేకానంద ఆదేశాల మేరకు ఆదివారం కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని అశ్విని కాలనీ, నూజివీడు కాలనీలలో మున్సిపాలిటీ చైర్మన్ సన్న శ్రీశైలం యాదవ్, బిఆర్ఎస్ పార్టీ కొంపల్లి మున్సిపాలిటీ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, ఇతర సీనియర్ నాయకులు, కార్యకర్తలు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ సన్న శ్రీశైలం యాదవ్, అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ కొంపల్లి మున్సిపాలిటీ అభివృద్ధి బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో శరవేగంగా అభివృద్ధి చెందిందని, మౌలిక వసతుల కల్పనలో భాగంగా రోడ్లు, డ్రైనేజీలను ఎంతో అభివృద్ధి చేసుకున్నామన్నారు. అభివృద్ధిని ఇలాగే కొనసాగించేందుకు మే 13న జరిగే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు లక్ష్మణ్ గౌడ్, రవీందర్ రెడ్డి, విజయ్, సత్యనారాయణ, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమం కోసం పాటుపడే పార్టీ బిఆర్ఎస్ మాత్రమే



**కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 28 :** మల్కాజ్గిరి పార్లమెంట్ ఎన్నికలను పురస్క రించుకొని బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గెలుపుకు మద్దతుగా కుత్బుల్లా పూర్ హ్యాట్రిక్ ఎమ్మెల్యే కేపీ.వివేకానంద ఆదేశాల మేరకు 125 - గాజుల రామారం డివిజన్ లెనిన్ నగర్ నందు బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఇంటింటా తిరుగుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మునుపెన్నడూ లేని విధంగా బస్తీలలో మౌలిక వసతులు కల్పిస్తూ అభివృద్ధి చేసిన ఏకైక పార్టీ బిఆర్ఎస్ మాత్రమేనన్నారు. ఈ కార్యక్రమంలో పాక్స్ డైరెక్టర్ పరిశే శ్రీనివాస్ యాదవ్, సీనియర్ నాయకులు అడ్వకేట్ కమలాకర్, డివిజన్ ఉపాధ్యక్షులు ఇబ్రహీం ఖాన్,తదితరులు పాల్గొన్నారు.

# మైక్రో ఫైనాన్స్ సంస్థల దురాగతం....

**నిబంధనలకు విరుద్ధంగా గ్రామాల్లో విచ్చల విడిగా ఫైనాన్స్ వ్యాపారం...**
**రుణవాయిదా చెల్లింపుల కోసం గ్రూపు సభ్యులు,కుటుంబ సభ్యులపై మైక్రోఫైనాన్స్ ప్రతినిధుల తీవ్ర వత్తిడి..అవసరమైతే దాడికి తెగింపు**
**మైక్రో ఫైనాన్స్ ఆగడాలతో ఆత్మహత్యలకు పాల్పడుతున్న కుటుంబాలు...గుట్టుచప్పుడు కాకుండా సెట్టిల్మెంట్లు**
**అధికారుల పర్యవేక్షణ లోపంతో గ్రామాల్లో జోరుగా ఫైనాన్స్ దందా...**
**మైక్రో ఫైనాన్స్ చర్యలతో సమాజంలో మానసిక,ఆర్థిక కుటుంబ కుంగుబాటుకు గురవుతున్న పేద కుటుంబాలు...**



హైదరాబాద్ : ఆత్కోరులో రుణ వాయిదా చెల్లింపు అలస్యమైనదుకు ఓ ఇంట్లోని కోడలు, మామలపై స్పందన మైక్రో ఫైనాన్స్ సంస్థ ప్రతినిధుల దాడి... మహిళ ,వృద్ధుడికి గాయాలుజరిగిన అన్యాయం పై పోలీసులకు పిర్యాదు చేసినందుకు ప్రతిగా రెండు లక్షల దొంగతనం చేశారని బాధితులపై పిర్యాదు...పేదలు,బడుగుల అవసరాలను ఆసరాగా చేర్చుకొన్న మైక్రో ఫైనాన్స్ సంస్థలు గ్రామాలు,పట్టణాలలో విచ్చల విడిగా ఫైనాన్స్ వ్యాపారం కొనసాగిస్తున్నాయి. పేదల కన్నీటి చుక్కలు,రక్తపు చుక్కలతో వ్యాపారానికి తెరలేపాయి.మైక్రో ఫైనాన్స్,బ్యాంకుల పేరుతో కా ర్యాలయాలపై బోర్డులు ఏర్పాటుచేసి గుట్టుచప్పుడు కాకుండా ఫైనాన్స్ వ్యాపారం నిర్వహిస్తున్నారు.రుణ వాయిదా చెల్లింపుల కోసం కొందరు ప్రైవేట్ సైన్యాన్ని (ఏజెంట్లు) అడ్డగోలుగా ఏర్పాటు చేసి పేదల నుండి పుక్కుపిండి మరీ డబ్బులు వసూలు చేస్తున్నారు.వీరి వ్యాపారానికి అధికారుల నుండి ఎలాంటి అడ్డుఅదుపు లేకపోవటంతో గ్రామాలు, పట్టణాల్లోని మహిళలతో గ్రూపులు ఏర్పాటు చేసి అక్రమంగా కోట్ల రూపాయల ఫైనాన్స్ దందా నిర్వహిస్తున్నారు.రుణ వాయిదా చెల్లింపుల కోసం ఇంటికి వెళ్లి మహిళలను, కుటుంబ సభ్యులతో అసభ్యంగా ప్రవర్తిస్తున్నారు.కొందరు మైక్రో ఫైనాన్స్ ప్రతినిధుల చర్యలతో మానసిక,ఆర్థిక క్షోభకు గురైన కుటుంబాల సభ్యులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు.జరిగిన సంఘటనను బయటకు తెలియకుండా సెట్టిల్ మెంట్లు చేసి మరలా వ్యాపారం కొనసాగిస్తున్నారు.

ఈ నెల 27 శనివారం (నిన్న) మధిర మండలం ఆత్కూరు గ్రామంలో రుణ వాయిదా చెల్లింపు కోసం వెళ్లిన ఓ నలుగురు స్పందన మైక్రో ఫైనాన్స్ సంస్థ ప్రతినిధులు ఆఖరి వాయిదా చెల్లింపులో అలస్యమైనందుకు కోడలు,మామను దుర్భాషలాడి వారిపై దాడి చేశారు. గాయపడిన బాధితులు మధిర ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొంది జరిగిన సంఘటనపై పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేశారు.తమపై పిర్యాదు చేశారన్న అక్కసుతో రెండు లక్షలరూపాయలు దొంగతనం చేశారని బాధితులపై మైక్రో ఫైనాన్స్ ప్రతినిదులు పిర్యాదు చేయటం కొసమెరుపు.గ్రామాలు, పట్టణాల్లో జరుగుతున్న ఈ అక్రమ ఫైనాన్స్ దందా పై చర్యలు తీసుకొని న్యాయం చేయాలని అధికారులను బాధితులు వేడుకుంటున్నారు....మైక్రో ఫైనాన్స్ సంస్థల్లో చీకటి కోణం....మినీ బ్యాంకింగ్ పేరుతో స్పందన,కీర్తన,బంధన్,మైక్రో ఫిన్ సంస్థల బరితెగించిన వడ్డీ వ్యాపారం...సంస్థల అగడాలకి గ్రామాలు,పట్టణాల్లో బలవుతున్న సామాన్యుల బ్రతుకులు....

# వివిధ పార్టీల నుండి కాంగ్రెస్ పార్టీ లో భారీ చేరికలు





**చౌటుప్పల్ ఏప్రిల్ 27**

చౌటుప్పల్ మున్సిపాలిటీ కి చెందిన బిఆర్ఎస్ పార్టీకి చెందిన 1,2,3,10,13,19 వార్డు కౌన్సిలర్లు మునుగోడు ముద్దుబిడ్డ జననేత మన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి సమాక్షంలో ఆదివారం కాంగ్రెస్ పార్టీ లో చేరడం జరిగింది.. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబానికి ఆర్థిక సాయం సర్వీ నరసింహ గౌడ్



**చౌటుప్పల్ ఏప్రిల్ 27 –** చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలో ఉన్న తాళ్లసింగారం గ్రామంలో నిరుపేద కుటుంబం...సరిపెల్లి అండాలు వారి కూతురు పెళ్లి కి వారి కుటుంబానికి ఆదివారం మాజీ సర్పంచ్ మరియు చౌటుప్పల్ కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షులు సుర్వి నరసింహ గౌడ్100/– కేజీల బియ్యం... వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు దొనకొండ కృష్ణ మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దొనకొండ బాలయ్య, నల్ల గణేష్ యాదవ్, దొనకొండ కృష్ణ, ఉడుతల నరసింహ గౌడ్, కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మట్టపల్లి శ్రీశైలం, సుక్క నరసింహ, దొనకొండ మల్లయ్య, దొనకొండ పాపయ్య ,దొనకొండ రాకేష్, మరియు గ్రామ పెద్దలు దొనకొండ ముత్తయ్య, దొనకొండ పెంటయ్య తదితరులు పాల్గొన్నారు.

# జహంగీర్ కు స్వాగతం పలికిన మాజీ సర్పంచ్ ఆనంద్



**రామన్నపేట ఏప్రిల్ 28**

నీరు నేమ్ల గ్రామంలో మాజీ సర్పంచ్ బోయిన ఆనంద్ సిపిఐఎం అభ్యర్థి జహంగీర్ కు పూలమాలవేసి స్వాగతం పలికినారు. ఆదివారం గ్రామంలో సిపిఐ ఎం నుండి చైతన్యం కల్పించిన ఘనత జహంగీర్ కు దక్కుతుందని తెలిపినారు యువత పెద్దలు స్థానిక నాయకుడు జాంగిర్కు ఓటు వేయాలని కోరినారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ నాగటి ఉపేందర్ రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షులు అశోక్ రెడ్డి ఉపేందర్ మల్లేష్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# పేద ప్రజల పక్షాన పోరాడే జాహంగీర్ నే గెలిపించండి



**తుర్కపల్లి ఏప్రిల్ 28** పేద ప్రజల పక్షాన పోరాడే ఎండి జహంగీర్ ను గెలిపించాలని, ఆదివారం తుర్కపల్లి మండలంలోని ములకలపల్లి లో ఇంటింటికి ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మహిళ రాష్ట్ర కన్వీనర్ గొప్పని పద్మ మాట్లాడుతూ గత 35 సంవత్సరాలుగా పేద ప్రజల కోసం అనేక పోరాటాలు ఉద్యమాలు నిర్వహించిన జహంగీర్ ను గెలిపించండి అని ఆయన కోరారు కేంద్రంలో అధికారంలో ఉన్న నరేంద్ర మోడీ ప్రభుత్వం ఉపాధి కూలీల పొట్టలు కొడుతూ నిధులకు కోత పెట్టిందని అన్నారు మోడీ ప్రభుత్వం ఉపాధి హామీ చట్టాన్ని తీసేయాలని ఆలోచన వెనక్కి తీసుకొని పని దినాలు కూడా 200 రోజులు పెంచి గిట్టుబాటు కూలిరేట్లను కట్టించి ఎండ తీవ్రతలకు తట్టుకునే టెంట్లను మంచినీళ్లు తదితర మౌలిక వసతులు కల్పించి ఉపాధి హామీ చట్టాన్ని రక్షించాలన్నారు మీ అమూల్యమైన ఓటు సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై వేసి కమ్యూనిస్టులను చట్ట సభలకు పంపిస్తే ఇలాంటి అనేక చట్టాలను తీసుకురావడానికి దోహదపడుతూ పేద ప్రజల పక్షాన నిలబడే జహంగీర్ నుగెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి పోతరాజు జహంగీర్ మండల నాయకులు సిల్వర్ పెంటయ్య

# బద్దు తండ బూత్ నెంబర్ 48 లో ఘర్ ఘర్ బిజెపి సంపర్క అభియాన్



**తుర్కపల్లి ఏప్రిల్ 28**

బిజెపి ప్రచార కార్యక్రమంలో భాగంగా ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మండలాధ్యక్షుడు శత్రు నాయక్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం గిరిజనుల సంక్షేమం–అభివృద్ధి కోసం ప్రవేశపెట్టిన పథకాలు తెలంగాణ రాష్ట్రంలో గిరిజన యూనివర్సిటీ, సబ్ ప్లాన్ స్కీం, వెంచర్ క్యాపిటల్ ఫండ్, ఆదివాసి ఉత్పత్తుల మార్కెటింగ్, స్కిల్ డెవలప్మెంట్ స్కీములు ప్రవేశపెట్టింది.. 75సంవత్సరాల స్వతంత్ర భారతంలో దేశ (ప్రథమ పౌరురాలిగా) రాష్ట్రపతిగా ఒక గిరిజన మహిళను చేసిన ఘనత భారతీయ జనతా పార్టీది ఈ నిర్ణయం వలన గిరిజనులకు ఎనలేని గౌరవం తెచ్చిపెట్టింది అని అన్నారు మరియు భువనగిరి పార్లమెంటు పరిధిలో బూర నర్సయ్య గౌడ్ ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి ఏడుముల్ల ఆంజనేయులు బత్తుల అనిల్ కుమార్ మేకల గణేష్ యాదవ్ నరేంద్ర నాయక్ మోహన్ నాయక్ సుమన్ నాయక్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# నన్ను గెలిపిస్తే మూసీ నదిని ప్రక్షాళన చేస్తా జహంగీర్



**రామన్నపేట ఏప్రిల్ 28**

నీర్నేముల గ్రామంలో సిపిఐఎం పార్టీ అభ్యర్థి జహంగీర్ ఆదివారం. ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. 1996లో మునిపంపుల గ్రామం నుంచి సర్పంచిగా ఎన్నికైన నన్ను మునిపంపుల నుంచి భువనగిరి కి పంపినారు భువనగిరి నుండి ఢిల్లీకి ఆశీర్వదించి పంపాలని మూసి నది ప్రక్షాళన రైతు సమస్యల గురించి ఉపాధి హామీ పనుల గురించి వేతనం గురించి ప్రజా సమస్యల నుంచి ఈ ప్రాంత బిడ్డగా కొట్లాడుతానని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైస్ ఎంపీపీ ఉపేందర్ మాజీ సర్పంచ్ బోయిన ఆనంద్ కార్యదర్శి బండా జగన్ వార్డ్ మెంబర్ నాగటి మహేష్ కిష్టయ్య రవి జిల్లా నాయకులు మరియు మండల నాయకులు పాల్గొన్నారు

# కార్యకర్తలకు అండగా ఉంటా


**మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య**




**రామన్నపేట ఏప్రిల్ 28:–**రామన్నపేట లో జరిగిన బిఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య ముఖ్యఅతిథిగా హాజరై.మాట్లాడుతూ కార్యకర్తలకు ఏ ఆపద వచ్చిన నేను బిఆర్ఎస్.పార్టీ అండగా ఉంటుందని ఆయన అన్నారు. కార్యకర్తలు ఎవరు అధర్య పడవద్దని. ఒకరు ఇద్దరు పార్టీని వీడినంత మాత్రాన పార్టీకి ఎలాంటి నష్టం లేదని అన్నారు రాబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థి క్యామ మల్లేష్ భారీ మెజార్టీతో గెలుపొందుతారని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి మండల ప్రధాన కార్యదర్శి పోషబోయిన మల్లేష్ రైతు సమన్వయ మాజీ చైర్మన్ బొక్క మాధవరెడ్డి వలిగొండ రామన్నపేట వ్యవసాయ కమిటీ మాజీ కంభంపాటి శీను మాజీ ఎంపీపీ జ్యోతి బలరాం. వివిధ గ్రామాల ఎంపీటీసీలు తాజా మాజీ సర్పంచులు ముఖ్య నాయకులు టిఆర్ఎస్వి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీకి పార్లమెంట్ ఎన్నికల్లో బుద్ధి చెప్పాలి :–మాజీ ఎమ్మెల్యే కోరు కంటి చందర్

**గోదావరిఖని టౌన్ ఏప్రిల్ 28 :–**గుడిపల్లి జయ్యారం గ్రామాల్లో రైతులతో కలిసి ధాన్యం కొనుగోలు కేంద్రాల ను పరిశీలించారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో రైతులను మభ్యపెట్టి కల్లబొల్లి మాటలు చెప్పి అధికారం చేపట్టిన కాంగ్రెస్ పార్టీ తిరిగి పార్లమెంట్ ఎన్నికల్లో సైతం అదే మాట మాట్లాడుతున్నారని, రైతులు గమనించి కాంగ్రెస్ పార్టీ నాయకులకు బుద్ధి చెప్పాలని మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని జయ్యారం గుడిపల్లి గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. రైతులతో కలిసి పార్లమెంట్ ఎన్నికల ప్రచారం చేశారు. అధికారం చేపట్టి 5 నెలలు ఐన ఇంతవరకు రైతుబంధు రుణమాఫీ జరగలేదని రైతులు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీయాలని, రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఎర్రం స్వామి, టిఆర్ఎస్ నాయకులు చింతకింది సత్యనారాయణ,కొప్పు రాజేశం, ఐలేష్ యాదవ్,పులికాంగ్రెస్ పార్టీకి పార్లమెంట్ ఎన్నికల్లో బుద్ధి చెప్పాలిలి:–.మాజీ ఎమ్మెల్యే కోరు కంటి చందర్, గుడిపల్లి జయ్యారం గ్రామాల్లో రైతులతో కలిసి ధాన్యం



కొనుగోలు కేంద్రాల ను పరిశీలించారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో రైతులను మభ్యపెట్టి కల్లబొల్లి మాటలు చెప్పి అధికారం చేపట్టిన కాంగ్రెస్ పార్టీ తిరిగి పార్లమెంట్ ఎన్నికల్లో సైతం అదే మాట మాట్లాడుతున్నారని, రైతులు గమనించి కాంగ్రెస్ పార్టీ నాయకులకు బుద్ధి చెప్పాలని మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని జయ్యారం గుడిపల్లి గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. రైతులతో కలిసి పార్లమెంట్ ఎన్నికల ప్రచారం చేశారు. అధికారం చేపట్టి 5 నెలలు ఐన ఇంతవరకు రైతుబంధు రుణమాఫీ జరగలేదని రైతులు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీయాలని, రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఎర్రం స్వామి, టిఆర్ఎస్ నాయకులు చింతకింది సత్యనారాయణ,కొప్పు రాజేశం, ఐలేష్ యాదవ్, పున్నం సాగర్, కాసర్ల ఆశాలు, రాజేందర్, మదన్, మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ దేవతల కొలుపు కార్యక్రమం

**గోదావరిఖని టౌన్ ఏప్రిల్ 28–**లింగాపూర్ గ్రామ ప్రజలకు తెలియచేయునది. ఏమనగా మన గ్రామ దేవతల కొలుపు వచ్చే మే నెల 04/05/2024–నుండి05/05/2024 వరకు రెండు రోజుల వరకు జరుగుతుంది.శనివారం 4/5/2024 బోనాలు, మరుసటి ఆదివారం రోజున బోడ్రాయి, పోచమ్మ కొలుపు ముగింపు కార్యక్రమం ఉంటుంది.ఆదివారం న గావు పట్టడం ఉంటుంది.ఈ కార్యక్రమం అనంతరం భక్తులు, ప్రజలు వారి వారి మొక్కులు చెల్లించుకొని ఆ గ్రామ దేవతల కృపకు పాత్రులు కాగలరని సామజిక సేవా కార్యకర్త నిమ్మలరాజు రవి ఒక ప్రకటనలో తెలిపారు.

# బిజెపి అధికారంలోకి వస్తే రాజ్యాంగమే మారుస్తారు



**గోదావరిఖని టౌన్ ఏప్రిల్ 28–**రామగుండం శాసనసభ్యులు మక్కాన్సింగ్ రాజఠాకూర్ నాయకత్వంలో రాబోయే పార్లమెంట్ ఎలక్షన్స్ సంబంధించి సమీక్ష సమావేశము గోదావరిఖని 47 వ డివిజన్ అడ్డగుంటపల్లిలో రామగుండం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ముస్లిం మైనారిటీ ఇంచార్జ్ ఎండి అబ్దుల్ గఫూర్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి పార్లమెంటరీ రామగుండం నియోజకవర్గ మైనారిటీ సెల్ పర్యవేక్షకులు (అబ్జర్వర్) మహమ్మద్ తాజుద్దీన్ బాబా అడ్వకేట్ పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశంలో 2014 పూర్వం ధరలు ఏ విధంగా ఉన్నాయి ప్రస్తుతం ఏ రకంగా పెరుగుతున్నాయి పేదరికం నిరుద్యోగం లో భారతదేశం యొక్క పరిస్థితి ఏ విధంగా ఉంది భవిష్యత్తులో దేశ పరిస్థితులు ఏ విధంగా ఉండబోతాయో తెలియజేయడం జరిగింది. అధికారంలో ఉన్న పార్టీ కేవలం మతం పేరుతో ఓట్లను అడుగుతూ భిన్నత్వంలో ఏకత్వం లాంటి భారతదేశాన్ని ముక్కలుగా చేస్తుందని మతం పేరుతో మనుషుల్ని విడదీస్తుందని మత సామరస్యానికి ప్రత్యేకమైన భారతదేశం తన విలువను కోల్పోతుందని చెప్పడం జరిగింది. అంతేకాకుండా మళ్లీ బిజెపి అధికారంలో వస్తే రాజ్యాంగాన్ని మార్చడానికి మైనారిటీలకు దళితులకు రిజర్వేషన్లు, ఓటు హక్కును తొలగించే అవకాశం కల గానే చెప్పడం జరిగింది. కాబట్టి ప్రతి ఒక్కరూ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలో తీసుకురావడానికి మన యొక్క పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ కి అత్యధిక మెజారిటీ తీసుకువచ్చేలా కృషి చేయాలని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ అధ్యక్షులు నజీముద్దీన్, టౌన్ అధ్యక్షులు ఆబిద్ ,మాలిక్, యాసీన్, అప్సర్, అంతర్గాం మండల అధ్యక్షులు మేరాజ్, ఫజల్, సిరాజ్, హమీద్, ముబీన్, అక్బర్, గౌస్, మొయిస్ మరియు 50 డివిజన్ల ప్రెసిడెంట్లు ముఖ్యమైన మైనారిటీ నాయకులు

# ఇంటింటికి కాంగ్రెస్ ప్రచారం షురూ



**గోదావరిఖని టౌన్ ఏప్రిల్ 28**

:– ఆదివారం రోజున జనగామ గ్రామం 9వ డివిజన్ లో రామగుండం శాసనసభ్యులు మక్కాన్సింగ్ రాజ్ ఠాగూర్ ఆదేశాల మేరకు పెద్దపల్లి కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీ పథకాలను ప్రజలకు వివరిస్తూ, ప్రభుత్వ పథకాలు మన గ్రామం లో ప్రతి ఒక్కరికి అందేలా చూడటం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల భాద్యత. ఎవరికయినా ప్రభుత్వ పథకాలు అందనట్లయితే వారు నా దృష్టికి తీసుక వస్తే పరిష్కారదిశ గా కృషి చేస్తానని ఈ సందర్భంగా పేర్కొన్నారు.



రాబోయే రోజులలో మన గ్రామ అభివృద్ధి కి మన ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజఠాకూర్ కట్టుబడి వున్నారు. అసెంబ్లీ ఎలక్షన్ లలో మనం అందరం ఏవిదంగానైతే కష్టపడి మక్కాన్సింగ్ రాజఠాకూర్ ని గెలిపించామో కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి గడ్డం వంశీ కృష్ణ ని చేతి గుర్తుకే ఓటు వేసి అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని కోరారు. జనగామ తొమ్మిదో డివిజన్ అధ్యక్షులు జనగామ శివ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమం లో క్లస్టర్స్ సాంబమూర్తి, కుంట సాయి, చిలకల శ్రీనివాస్ యాదవ్, జువ్వడి మాధవరావు, బొడ్డు వెంకటి, జనగామ నారాయణ, సొన్నాయిల అశోక్, తూడి మంగ, జనగామ రాజలింగు, భీముని తిరుపతి గౌడ్, చుక్కల శ్రీనివాస్, గుండెబోయిన శివ స్వామి, కంది మురళి, దామర నేను శ్రీకాంత్, గుండెబోయిన కుమార్ యాదవ్,జనగామ లింగస్వామి,బొడ్డు కుమార్ బద్రి, మరియు అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాజ్యాంగం మార్చే దమ్ము ఉందా

**రాజ్యాంగాన్ని టచ్ చేస్తే భారతదేశ రెండుగా విడిపోవడం ఖాయం**

**భువనగిరి ఏప్రిల్ 28 (–**భారత రాజ్యాంగం అంటే ఆశామాషి కాదు అనే సత్యాన్ని గమనించాలి భారతదేశంలో ప్రతి పౌరుడు సుఖ సంతోషాలతో ఉండాలని అన్ని మతాలు అన్ని కులాలకు స్వేచ్ఛనిస్తూ ఆనాడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రజాస్వామ్య వ్యవస్థను ఏర్పాటు చేసి ప్రజాస్వామ్యం బ్రతికుండలని ఎన్నో కలలుగని అనేక కష్ట నష్టాలు వచ్చిన వెనకడుగు వేయకుండా రాజ్యాంగాన్ని రచించి మనకు అందించిన గొప్ప మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అలాంటి రాజ్యాంగం ఉండబట్టే ఈనాడు మనం భారత దేశంలో స్వేచ్ఛగా బ్రతుకుతున్నాం కానీ కొన్ని రాజకీయ పార్టీలు కొన్ని మతతత్వ శక్తులు మేము అధికారంలోకి వస్తే రాజ్యాంగం మార్చేస్తాం అంటూ పగటి కలలు కనడం వెర్రితనమే అవుతుంది రాజ్యాంగాన్ని మార్చాలని కుట్రలు చేస్తే అవి వారి వినాశానికి సంకేతం అని భారత దేశంలో ఉండబడిన ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాలు చూస్తూ ఊరుకుంటాయా అని ఎందుకు ఆలోచించడం లేదో తెలుసుకోవాలి ఇవ్వాళ భారత రాజ్యాంగం మనము ప్రభుత్వాలను నడుపుతున్న పరిపాలన చేస్తున్నాము అనే సత్యాన్ని గమనించాలి రాజ్యాంగాన్ని మారుస్తామంటే భారతదేశంలో ఏ కులము ఏ మతము ఉండొద్దని వారి ఆలోచన అయితే భారతదేశంలో ఉండబడిన ప్రజాస్వాంకవాదులు మేధావులు విద్యార్థులు యువకులు ఏకమైతే భారత రాజ్యాంగాన్ని టచ్ చేస్తే ఏమవుతదో ఒకసారి ఆలోచించాలి మూర?ంగా ఆలోచన లేకుండా రాజ్యాంగ మారుస్తామంటే అది మీ వల్ల కాదు కదా అది ఎన్నటికీ ఆ కల నెరవేరదని గుర్తుంచుకోవాలి. రాజ్యాంగం మార్చాలి అంటే మళ్ళీ మనువాదం తీసుకురావడమేనా ఇది గమనించాలి. ఇప్పటికైనా ఆలోచించాలి రాజ్యాంగాన్ని మారిస్తే భారతదేశం రెండుగా విడిపోవడం ఖాయం



**Owner, Editor, Printed & Published :** Gillala Buchi Reddy 12-114/1/85, Krishna Sai Nagar, Peerzadiguda, Medipally Mandal, Medchal-Malkajgiri District -500098. Telangana. Printed at S.A Printers,D-No. 3-92 Shed No 2, Sy No 45 & 49, Sadasiv Nagar, Narapally Village, Ghatkasar Mandal, Medchal-Malkajgiri District -500098, Telangana, RNI NO : TELTEL/2023/86487 Cell: 8125972476. website : quicktodaynews.com .com, e-mail : quicktodaynews@gmail.com